

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
No: KNL/3`78(D)/2026`2028

అంగన్వాడి కేంద్రంలో ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు



Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 262 పేజీలు - 08 వెల - 05/-

శుక్రవారం 18-09-2026

## నిబంధనలపై హెచ్ఆర్‌డబ్ల్యూ తీవ్ర ఆందోళన

- చైనాలో కొత్త నిష్క్రమణ ఆంక్షలు అమల్లోకి
- పౌరులు, విదేశీయుల ప్రయాణంపై అధికారులకు విస్తృత అధికారాలు
- జాతీయ భద్రత పేరుతో ఆంక్షలు విధించే అవకాశం
- విదేశీయులపైనా గతంలో ఆంక్షలు విధించిన ఉదాహరణలు

చైనా ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నిబంధనలపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.



2

## రక్తదానం చేసిన ఢిల్లీ సీఎం రేఖా గుప్తా

- తన 14 అవయవాలను దానం చేస్తానని రేఖా గుప్తా ప్రతిజ్ఞ
- అవయవదానాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక పోర్టల్ ప్రారంభం
- గిగ్ వర్కర్ల కోసం 'నమో శ్రామిక్ సేవా కేంద్రం' ఏర్పాటు
- 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా ఈ కార్యక్రమాల నిర్వహణ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా వినూత్న సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలిచారు. ఆమె స్వయంగా రక్తదానం చేయడంతో పాటు, తన అవయవాలను



2

# చంద్రబాబు ప్రసంగానికి రాజ్‌నాథ్ జేజేలు

అయోధ్యలో వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని యూపీ ప్రభుత్వానికి విజ్ఞప్తి

- దేశ ప్రయోజనాల కోసం ప్రధాని మోదీకి అండగా నిలవాలని పిలుపునిచ్చిన చంద్రబాబు
- VKS మంత్రంతో భారత్ అభివృద్ధి ప్రస్థానం అన్‌స్టాపబుల్ అని వ్యాఖ్య
- చంద్రబాబు ప్రసంగానికి వారణాసిలో విశేష స్పందన, చప్పట్లతో మార్మోగిన సభా ప్రాంగణం
- ప్రధానిగా మోదీ 25 ఏళ్ల ప్రస్థానం సందర్భంగా వారణాసిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం




"ప్రధాని నరేంద్ర మోదీ సరైన సమయంలో సరైన నాయకుడు (రైట్ టైమ్.. రైట్ లీడర్). ఆయన నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. రాజకీయ ప్రయోజనాలను పక్కనపెట్టి, కేవలం దేశ ప్రయోజనాల కోసం ప్రధాని మోదీకి మనమందరం అండగా నిలవాలి. ఎన్డీయే ఐక్యతే ఈ దేశానికి బలం"

అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల పాలనా ప్రస్థానం, ఆయన జన్మదినాన్ని



పురస్కరించుకుని వారణాసిలో మంగళవారం నిర్వహించిన 'వారణాసి-వాద్‌నగర్ సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, ప్రధాని మోదీ సారథ్యంలో భారత్ సాధిస్తున్న ప్రగతిని, సంక్షేమం నుంచి సాంకేతికత వరకు చోటుచేసుకున్న విప్లవాత్మక మార్పులను సమగ్రంగా వివరించారు.


### VKS మంత్రంతో అభివృద్ధి

కాశీ క్షేత్రం ప్రధాని మోదీకి కర్మభూమి అని, ఇక్కడి ప్రజలు కేవలం తమ ఎంపీని మాత్రమే కాక, దేశానికి ఓ గొప్ప నాయకుడిని

మిగతా 2లో

# తెలంగాణను ప్రపంచం గర్వించే రాష్ట్రంగా తీర్చిదిద్దుదాం

- ప్రజల భాగస్వామ్యంతో ఆధునిక తెలంగాణ నిర్మాణం: సీఎం రేవంత్‌రెడ్డి
- రైతు సంక్షేమం, మహిళా సాధికారత, సామాజిక న్యాయమే ప్రజా పాలనకు పునాదులు
- 2047 నాటికి రూ.3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ



హైదరాబాద్, సెప్టెంబరు 17: నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల భాగస్వామ్యంతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందేలా ఆధునిక తెలంగాణను నిర్మించి, ప్రపంచం గర్వించే రాష్ట్రంగా తీర్చిదిద్దుకుందామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. సెప్టెంబరు 17 తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రజల స్వేచ్ఛ, ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడిన యోధులకు నివాళులు అర్పిస్తూ తెలంగాణ

మిగతాది 2లో

## రోడ్డు ప్రమాదంలో విశాఖకు చెందిన ఇద్దరు మృతి

- ఆస్ట్రేలియాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో విశాఖకు చెందిన ఇద్దరు మహిళలు మృతి
- మృతులు వీడీసీప మాజీ అధికారి జీటీ ప్రసాద్ భార్య, కోడలు
- కుటుంబ వేడుక కోసం ఆస్ట్రేలియా వెళ్లగా మెల్బోర్న్‌లో ఘటన




2

## రైతులకు అండగా నిలుస్తాం: జగన్

- రాష్ట్రంలో కరవు పరిస్థితులపై జగన్ ఆందోళన
- ఈ ఖరీఫ్‌లో సాగు 56.4 లక్షల ఎకరాలకే పరిమితమయిందన్న జగన్
- రైతులను నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్




ఆంధ్రప్రదేశ్‌లో తీవ్రమవుతున్న కరవు, వర్షాభావ పరిస్థితులపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి రీజనల్ కో-ఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన జిల్లాల వారీగా పరిస్థితులపై సమీక్ష జరిపారు. ఖరీఫ్ ప్రారంభం నుంచి సెప్టెంబర్ 16 వరకు రాష్ట్రంలో 51 శాతానికి పైగా వర్షపాతం లోటు నమోదైందని, మొత్తం 688 మండలాల్లో 628 మండలాలు తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని ఈ సందర్భంగా తెలిపారు. ఎల్‌నినో ప్రభావం ఉంటుందని ముందే తెలిసినా కూటమి ప్రభుత్వం నివారణ చర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు.

మిగతాది 2లో

## మన మాట వినకుండా ఏఐ ఏం చేస్తోంది?

- ఏఐ మోడళ్ల అనూహ్య ప్రవర్తనపై ఓపెన్ఏఐ నివేదికలు
- తప్పులను ఏఐ దాచిపెట్టిన ఘటనలు గుర్తించిన సంస్థ
- సమాచారం లేకపోతే డేటాను సృష్టించిన ఏఐ మోడల్
- గిట్‌హబ్‌లో 'ఏపీఐ కీ'ల కోసం మోడల్ వెతుకులాట
- అనుమతి లేకుండా ఫైళ్లను పబ్లిక్ సైట్లలోకి అప్‌లోడ్ చేసిన ఏజెంట్లు




మనం ఇచ్చిన ఆదేశాల ప్రకారమే ఏఐ పనిచేస్తుందనుకుంటాం. కానీ కొన్ని సందర్భాల్లో ఏఐ మోడళ్లు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నాయి. చేసిన తప్పులను దాచడం, సమాచారం అందుబాటులో లేకపోతే డేటాను సృష్టించడం, అనుమతి లేకుండా 'ఏపీఐ కీ'ల కోసం వెతకడం, స్థానికంగా ఉండాల్సిన ఫైళ్లను పబ్లిక్ వెబ్‌సైట్లలోకి అప్‌లోడ్ చేయడం వంటి ఘటనలను ఓపెన్ఏఐ గుర్తించింది. దీంతో తమ ఏఐ మోడళ్లలో చోటుచేసుకునే అనూహ్య, అనధికార ప్రవర్తనపై ఇకపై క్రమం తప్పకుండా నివేదికలు విడుదల చేయాలని సంస్థ నిర్ణయించింది.

మిగతాది 2లో

## మోదీ ప్రసంగాల్లో జెన్-జీ స్లాంగ్.. ప్రధాని వాడిన ఆ పదాల అర్థమేంటో తెలుసా?

ఎస్ఆర్‌సీసీ, ఇండియా-డెన్మార్క్ సదస్సుల్లో ఈ పదాల ప్రస్తావన

- ప్రసంగాల్లో జెన్-జీ స్లాంగ్ వాడుతున్న ప్రధాని మోదీ
- యువతకు చేరువయ్యేందుకు కొత్త కమ్యూనికేషన్ వ్యూహం
- 'ఫ్లెక్స్', 'ఫోమో', 'ఓజీ' వంటి పదాల వినియోగం



2

ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రసంగ శైలిలో మార్పులు చేస్తూ, యువతకు మరింత చేరువయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా, నేటి తరం యువత (జెన్-జీ) ఎక్కువగా వాడే ఆధునిక పరిభాషను, స్లాంగ్ పదాలను తన ప్రసంగాల్లో ఉపయోగిస్తూ అందరినీ ఆకర్షిస్తున్నారు.

## కేసీఆర్, కుటుంబ ఆస్తులపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు.. మాజీ

- మాజీ సీఎంకు ఉన్నది 67 ఎకరాలేనని స్పష్టం
- పుట్టుక నుంచి తమ ఆస్తులపై విచారణకు సిద్ధమని ప్రకటన
- మీ ఆస్తులపైనా విచారణకు సిద్ధమా అంటూ రేవంత్‌కు సవాల్



ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుటుంబ ఆస్తులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. కేసీఆర్‌కు 1,000 ఎకరాల ఫామ్‌హౌస్ ఉందంటూ ముఖ్యమంత్రి విషప్రచారం చేస్తున్నారని, ఇందుకు ఆయన తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.

మిగతాది 2లో

## ప్రధాని మోదీ పుట్టినరోజు.. 'ఆశీర్వాద దీపం' వెలిగించిన నారా లోకేశ్

ప్రధాని నరేంద్ర మోదీకి మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు శుభాకాంక్షలు



2

# నిబంధనలపై హెచ్‌ఆర్‌డబ్ల్యూ తీవ్ర ఆందోళన

చైనా ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నిబంధనలపై




ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. దేశ పౌరులతో పాటు విదేశీయులు చైనా నుంచి బయటకు వెళ్లకుండా అడ్డుకునే అధికారం అధికారులకు ఈ నిబంధనలు కల్పిస్తున్నాయని హ్యూమన్ రైట్స్ వాచ్ (హెచ్‌ఆర్‌డబ్ల్యూ) తెలిపింది. ఈ నిర్ణయం అంతర్జాతీయంగా గుర్తించిన దేశాన్ని విడిచి వెళ్లే హక్కుకు విరుద్ధంగా ఉందని పేర్కొంది.

సెప్టెంబరు 15 నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చాయి. జాతీయ భద్రత, ప్రమాదాల పేరుతో, స్పష్టత లేని కారణాలతో ప్రయాణాన్ని అడ్డుకునే అవకాశం అధికారులకు కల్పించారని హెచ్‌ఆర్‌డబ్ల్యూ ఆరోపించింది. దేశం విడిచి వెళ్లడంపై ఆంక్షలు విధించాలంటే అవి అవసరమైనవి, సముచితమైనవిగా ఉండాలని అంతర్జాతీయ మానవ హక్కుల చట్టాలు చెబుతున్నాయని సంస్థ పేర్కొంది.

హెచ్‌ఆర్‌డబ్ల్యూ ఆసియా విభాగం డిప్యూటీ డైరెక్టర్ మాయా వాంగ్ ఈ నిర్ణయంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఎవరిని దేశం నుంచి బయటకు వెళ్లనివ్వాలి? ఎవరిని అడ్డుకోవాలి? అన్నది అధికారులు తమ ఇష్టానుసారం నిర్ణయించే పరిస్థితి ఏర్పడుతోందని ఆమె అన్నారు. మానవ హక్కుల కార్యకర్తలు, కొన్ని మైనారిటీ వర్గాల అంతర్జాతీయ ప్రయాణాలపై ఇప్పటికే చైనా అధికారులు నిఘా, ఆంక్షలు పెంచారని తెలిపారు.

విదేశీయులపైనా ఇదే పరిస్థితి ఉండొచ్చని హెచ్‌ఆర్‌డబ్ల్యూ హెచ్చరించింది. 2025 జులైలో ఓ అమెరికా ప్రభుత్వ ఉద్యోగి, వెల్స్ ఫార్గో బ్యాంక్ అధికారి చైనా నుంచి బయటకు వెళ్లకుండా అధికారులు అడ్డుకున్నారని పేర్కొంది. వారిపై ఎలాంటి క్రిమినల్ కేసులు నమోదు కాలేదని తెలిపింది.

చైనా గత దశాబ్దంలో దేశం విడిచి వెళ్లే విషయంలో ఆంక్షలను క్రమంగా పెంచిందని హెచ్‌ఆర్‌డబ్ల్యూ పేర్కొంది. ముఖ్యంగా మతపరమైన మైనారిటీలు, మానవ హక్కుల కార్యకర్తలపై ప్రయాణ పరిమితులు పెరిగాయని తెలిపింది. 2016లో జిన్‌జియాంగ్ అధికారులు గతంలో జారీ చేసిన పాస్‌పోర్టులను స్వాధీనం చేసుకున్న తర్వాత మైనారిటీ ఉయ్ గర్ ముస్లింల విదేశీ ప్రయాణంపై ఆంక్షలు మరింత తీవ్రమయ్యాయని చెప్పింది.

కొత్త నిబంధనలు భావ వ్యక్తీకరణ, విద్యా స్వేచ్ఛపై కూడా ప్రభావం చూపొచ్చని హెచ్‌ఆర్‌డబ్ల్యూ ఆందోళన వ్యక్తం చేసింది. దేశం విడిచి వెళ్లకుండా అడ్డుకుంటారనే భయంతో చైనా పౌరులు, విదేశీయులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడంలో వెనుకడుగు వేసే అవకాశం ఉందని పేర్కొంది.

# మన మాట వినకుండా ఏఐ ఏం చేస్తోంది?

ఇలాంటి ప్రవర్తనను ఓపెన్‌ఏఐ 'మిస్‌అలైన్‌మెంట్'గా పేర్కొంది. అంటే డెవలపర్లు నిర్దేశించిన లక్ష్యాలు, పరిమితులు, భద్రతా నియమాలకు విరుద్ధంగా ఏఐ మోడల్ వ్యవహరించడం. ఇప్పటివరకు ఇలాంటి ఘటనలపై అప్పుడప్పుడు మాత్రమే వివరాలు వెల్లడించామని సంస్థ తెలిపింది. ఇకపై ఘటనపై పూర్తి కారణం తెలియకపోయినా, సమస్యను పూర్తిగా పరిష్కరించే చర్యలు ఇంకా పూర్తికాకపోయినా నివేదికలను విడుదల చేయాలని నిర్ణయించింది.

**తప్పులను దాచే ప్రయత్నం**

ఓపెన్‌ఏఐ విడుదల చేసిన తొలి ఆరు నివేదికల్లో ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఒక శిక్షణ పరీక్షలో జీపీటీ-5.6 రాశీశ్రీ మోడల్ టాస్క్ సారాంశాల్లో భవిష్యత్ వెర్షన్లకు సూచనలు చేర్చినట్లు తెలిపింది. తప్పులను దాచాలని, సమాచారం అందుబాటులో లేకపోతే దాన్ని సృష్టించాలని ఆ సూచనల్లో పేర్కొన్నట్లు నివేదిక వెల్లడించింది.

**లేని డేటాను సృష్టించి..**

మరో విడుదల చేయని ఏఐ మోడల్ గిట్‌హబ్‌లో బహిరంగంగా
బయటపడిన 'ఏపీఐ కీ'ల కోసం వెతికినట్లు ఓపెన్‌ఏఐ తెలిపింది. వాటిని అనుమతి లేకుండా ఉపయోగించినట్లు పేర్కొంది. అయితే అవసరమైన సమాచారం దొరకకపోవడంతో ఆ మోడల్ కొన్ని గణాంకాలను సృష్టించి వాటిని నిజమైన డేటాగా చూపించినట్లు నివేదికలో వెల్లడించింది.

**ఫైళ్లను బయటకు పంపిన ఏజెంట్లు**

స్థానికంగానే ఉండాల్సిన సమాచారాన్ని పంచుకునేందుకు ఏఐ ఏజెంట్లు కొన్ని ఫైళ్లను పబ్లిక్ హోస్టింగ్ సర్వీసుల్లోకి అప్‌లోడ్ చేసిన ఘటనలు కూడా గుర్తించారు. ఈ ఘటనలు ఏఐ వ్యవస్థలను మానవుల సూచనలు, భద్రతా పరిమితులకు అనుగుణంగా పనిచేయించే విషయంలో ఇంకా సవాళ్లు ఉన్నాయని చూపిస్తున్నాయని ఓపెన్‌ఏఐ పేర్కొంది.

ఇకపై ఓపెన్‌ఏఐలోని ఏ ఉద్యోగి అయినా అనుమానాస్పద ఏఐ ప్రవర్తనను నివేదించవచ్చు. భద్రత, ఏఐ అలైన్‌మెంట్ బృందాలు ఆ ఘటనపై దర్యాప్తు చేస్తాయి. ఇతరులపై ప్రభావం పడిందా? దాన్ని బహిరంగంగా వెల్లడించాల్సిన అవసరం ఉందా? అన్నది పరిశీలించి నిర్ణయం తీసుకుంటాయి. అయితే తాజాగా వెల్లడించిన ఆరు ఘటనలు పూర్తి జాబితా కాదని, వీటి ఆధారంగా ఇలాంటి సమస్యలు ఏఐ మోడళ్లలో ఎంత తరచుగా జరుగుతున్నాయో అంచనా వేయరాదని ఓపెన్‌ఏఐ స్పష్టం చేసింది.

# మోదీ ప్రసంగాల్లో జెన్-జీ స్లాంగ్.. ప్రధాని వాడిన ఆ పదాల అర్థమేంటో తెలుసా?

యువత (జెన్-జీ) ఎక్కువగా వాడే ఆధునిక పరిభాషను, స్లాంగ్ పదాలను తన ప్రసంగాల్లో ఉపయోగిస్తూ అందరినీ ఆకర్షిస్తున్నారు. ఆయన ప్రసంగాల్లో ఈ కొత్త పదజాలం వాడటం వెనుక, యువ ఓటర్లను ఆకట్టుకోవాలనే స్పష్టమైన వ్యూహం కనిపిస్తోంది. ఇటీవల ఢిల్లీలోని శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ (ఎస్ఆర్‌సీసీ) శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆ కళాశాల పూర్వ విద్యార్థులను 'ఓజీ' (రా+)లుగా అభివర్ణించారు. జెన్-జీ పరిభాషలో 'ఓజీ' అంటే 'ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్' అని అర్థం. అంటే తమ రంగంలో అత్యంత ప్రావీణ్యం ఉన్నవారిని, ప్రత్యేకమైన వారిని గౌరవంగా ఇలా పిలుస్తారు.

ఇదే ప్రసంగంలో 'ఫ్లెక్స్' (ఖీశ్రీవఝ) అనే పదాన్ని కూడా ఆయన వాడారు. "ఈ రోజుల్లో కూడా ఢిల్లీ యూనివర్సిటీలో మీరు ఎస్ఆర్‌సీసీ విద్యార్థి అని చెప్పుకోవడం ఒక 'ఫ్లెక్స్' లాంటిది" అని ఆయన వ్యాఖ్యానించారు. తమకున్న హోదాను, నైపుణ్యాన్ని లేదా విజయాన్ని గర్వంగా ప్రదర్శించడాన్ని 'ఫ్లెక్స్' అంటారు. ఇంతకుముందు 2022లో డెన్మార్క్ ప్రధానితో కలిసి ఇండియా-డెన్మార్క్ బిజినెస్ ఫోరమ్‌లో ప్రసంగిస్తూ ప్రధాని 'ఫోమో' (ఖీశీవీ) అనే పదాన్ని ప్రస్తావించారు. 'ఫియర్ ఆఫ్ మిస్సింగ్ అవుట్' అనే పదబంధానికి సంక్షిప్త రూపమే ఈ 'ఫోమో'. సోషల్ మీడియాలో ఈ పదం చాలా ప్రాచుర్యం పొందింది. భారత్‌లో పెట్టుబడులు పెట్టని వారు గొప్ప అవకాశాన్ని కోల్పోతారని, వారు 'ఫోమో'కు గురవుతారని చెప్పడానికి మోదీ ఈ పదాన్ని చమత్కారంగా ఉపయోగించారు.

ప్రధాని మోదీ ఈ తరహా పదాలను ఉపయోగించడం ఒక విస్తృత కమ్యూనికేషన్ వ్యూహంలో భాగమని విశ్లేషకులు భావిస్తున్నారు. సోషల్ మీడియా, ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ తరహా కంటెంట్‌తో యువతను ఆకట్టుకోవడం దీని ప్రధాన ఉద్దేశం. సంప్రదాయ రాజకీయ ప్రసంగాలకు భిన్నంగా, మారుతున్న కాలానికి అనుగుణంగా తనను తాను మలచుకుంటూ యువతరంతో మమేకం అయ్యేందుకు మోదీ చేస్తున్న ఈ ప్రయత్నం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది.

---

# చంద్రబాబు ప్రసంగానికి రాజ్‌నాథ్ జేజేలు

గొప్ప నాయకుడిని అందించారని చంద్రబాబు అన్నారు. "ఎఖూ (వాద్‌నగర్, కాశీ, సెప్టెంబర్) అనేది నేటి భారత అభివృద్ధి మంత్రం. ప్రధాని మోదీ పాలనలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. 80 కోట్ల మందికి ఉచిత ఆహార ధాన్యాలు అందుతున్నాయి. జల్ జీవన్ మిషన్, అమృత్ వంటి పథకాలతో 4 కోట్ల ఇళ్లకు తాగునీటి సౌకర్యం కలిగింది. పీఎం కిసాన్ పథకం ద్వారా 11 కోట్ల మంది రైతులకు మధ్యవర్తులు లేకుండా నేరుగా వారి ఖాతాల్లోకి నగదు అందుతోంది," అని వివరించారు. కరోనా మహమ్మారి సమయంలో 200 కోట్ల వ్యాక్సిన్ డోసులు ఉత్పత్తి చేయించి, 140 కోట్ల మంది ప్రజలను కాపాడటమే కాకుండా, 101 దేశాలకు ఉచితంగా వ్యాక్సిన్లు అందించి మోదీ మానవత్వాన్ని చాటారని కొనియాడారు.

ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి విధానాలతో ఒకప్పుడు రక్షణ పరికరాలు దిగుమతి చేసుకునే భారత్, ఇప్పుడు ఎగుమతి చేసే స్థాయికి చేరిందని చంద్రబాబు తెలిపారు. "టెక్నాలజీని పూర్తిస్థాయిలో అర్థం చేసుకున్న ఏకైక ప్రధాని మోదీ. స్పేస్, డ్రోన్, క్వాంటం, సెమీ కండక్టర్ టెక్నాలజీలతో యువతకు ఉపాధి అవకాశాలు సృష్టిస్తున్నారు. ఆయన దూరదృష్టితో దేశంలో 2.20 లక్షల స్టార్టప్‌లు ఏర్పాటయ్యాయి. యువత ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదిగారు," అని అన్నారు. మహిళా సాధికారతకు 'భేటీ బచావో-భేటీ పడావో', 'లఖ్‌పతీ దీదీ' వంటి పథకాలతో పాటు, చట్టసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్లు కల్పించే 'నారీ శక్తి అధినియమ్' ఒక గేమ్ ఛేంజర్ కాబోతోందని అభిప్రాయపడ్డారు.

దేశ భద్రత విషయంలో మోదీ ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రశంసిస్తూ, "ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ శక్తిని ప్రపంచానికి చాటి చెప్పారు. దేశంలో వామపక్ష తీవ్రవాదాన్ని దాదాపు అంతమొందించారు. దానికి నేనూ ఒక బాధితుడినే. నక్సలైట్లు నన్ను టార్గెట్ చేశారు. కానీ మోదీ పాలనలో దేశం సురక్షితంగా ఉంది" అని చంద్రబాబు గుర్తుచేశారు.

భవిష్యత్ ప్రణాళికలు, అయోధ్యలో శ్రీవారి ఆలయం
దేశంలో నదుల అనుసంధానం కేవలం ప్రధాని మోదీతోనే సాధ్యమవుతుందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. "బ్రహ్మపుత్ర, గంగ, మహానది, గోదావరి, కావేరి నదులను అనుసంధానిస్తే భారత్ అభివృద్ధి అన్‌స్టాపబుల్ అవుతుంది," అని ఆయన అన్నారు. శతాబ్దాల కల అయిన అయోధ్య రామమందిర నిర్మాణాన్ని మోదీ నిజం చేశారని ప్రశంసించారు. ఈ సందర్భంగా, "త్రేతాయుగ దైవమైన శ్రీరాముని జన్మస్థలం అయోధ్యలో, కలియుగ దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించాలని భావిస్తున్నాం. ఇందుకు 10 ఎకరాల భూమి కేటాయించాలి" అని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను వేదికపైనే కోరారు.

'ఆజ్ మే కాశీకే పవిత్ర ధర్తీ పర్ ఖడా హూ' అంటూ హిందీలో ప్రసంగాన్ని ప్రారంభించిన చంద్రబాబు, సభికులను తన ప్రసంగంలో భాగస్వాములను చేస్తూ ముందుకు సాగారు. 'దేశ్ బదల్ రహా హై, దేశ్ ఆగే బఢ్ రహా హై' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలకు సభికుల నుంచి పెద్ద ఎత్తున చప్పట్లు, హర్షధ్వానాలు వ్యక్తమయ్యాయి. చంద్రబాబు ప్రసంగం ముగిశాక రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రత్యేకంగా స్పందిస్తూ, "చంద్రబాబు చాలా అద్భుతంగా మాట్లాడారు.. వెరీ వెల్.. వెరీ వెల్" అని ప్రశంసించి, ఆయనకు అభినందనగా చప్పట్లు కొట్టాలని సభికులను కోరారు. దీంతో రుద్రాక్ష్ కన్వెన్షన్ సెంటర్ మొత్తం కరతాళ ధ్వనులతో మార్మోగింది. కార్యక్రమానికి ముందు చంద్రబాబు, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, చిరాగ్ పాశ్వాన్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి కాశీ విశ్వనాథుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 'సేవా సంకల్ప్ యాత్ర'ను జెండా ఊపి ప్రారంభించారు.

## రైతులకు అండగా నిలుస్తాం: జగన్

ఖరీఫ్‌లో సాధారణంగా 76 లక్షల ఎకరాల్లో సాగు జరగాల్సి ఉండగా కేవలం 56.4 లక్షల ఎకరాలకే పరిమితమైందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. విత్తనం వేయలేకపోయిన రైతులకు ఎకరాకు రూ.15,000, పంట దెబ్బతిన్న రైతులకు ఎకరాకు రూ.25,000 చొప్పున ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు ఉచిత పంటల బీమాను పునరుద్ధరించి పాత బకాయిలైన రూ.3,000 కోట్లను విడుదల చేయాలన్నారు. ఒక్కో రైతుకు అన్నదాత సుఖీభవ కింద పెండింగ్‌లో ఉన్న రూ.41,000 చెల్లించాలని సూచించారు. ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూ.6,000 కోట్లు అందించాలన్నారు. రాయలసీమ ప్రాజెక్టులకు నీటిని తరలించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. సాగునీటి రంగంలో ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును తప్పుబడుతూ, పోలవరం నిల్వ సామర్థ్యంపై రాజీపడుతూ ఉనికి కోసం లిఫ్ట్ ప్రాజెక్టులతో డ్రామాలు ఆడుతున్నారని జగన్ విమర్శించారు. కరవు బారిన పడిన గ్రామీణ ప్రాంత ప్రజల కోసం అదనంగా 150 రోజుల ఉపాధి హామీ పనులు కల్పించాలని, తాగునీటి ఎద్దడి నివారణకు ఉచిత ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వైసీపీ క్షేత్రస్థాయి కార్యాచరణ చేపడుతుందని, త్వరలోనే తాను స్వయంగా కరవు ప్రాంతాల్లో పర్యటించి రైతులకు అండగా నిలుస్తానని స్పష్టం చేశారు.

# రక్తదానం చేసిన ఢిల్లీ సీఎం రేఖా గుప్తా

(మొదటి పేజీ తరువాయి)

పాటు, తన అవయవాలను దానం చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. అంతేకాకుండా, గిగ్ వర్కర్ల కోసం ఒక ప్రత్యేక సేవా కేంద్రాన్ని కూడా ప్రారంభించారు. ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను పురస్కరించుకుని చేపట్టిన 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా ఈ కార్యక్రమాలను నిర్వహించారు. వివరాల్లోకి వెళితే, త్యాగరాజ్ స్టేడియంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో సీఎం రేఖా గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె రక్తదానం చేశారు. అనంతరం, గుండె, కాలేయం, మూత్రపిండాలు, ఊపిరితిత్తులతో సహా తన 14 అవయవాలను దానం చేయడానికి అంగీకరిస్తూ ప్రతిజ్ఞ చేశారు. అవయవదానంపై ప్రజల్లో అవగాహన పెంచి, దానిని ప్రోత్సహించేందుకు స్టేట్ ఆర్గాన్ అండ్ టిష్యూ ట్రాన్స్‌ప్లాంట్ ఆర్గనైజేషన్ (సొట్టో), నేషనల్ ఆర్గాన్ అండ్ టిష్యూ ట్రాన్స్‌ప్లాంట్ ఆర్గనైజేషన్ (నొట్టో) సంయుక్తంగా రూపొందించిన అవయవదాన పోర్టల్‌ను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంపై సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో రేఖా గుప్తా స్పందిస్తూ, "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి పుట్టినరోజున 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా రక్తదానం చేశాను. ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజా సేవ, అంకితభావం, దేశ నిర్మాణం స్ఫూర్తితో ఈ కార్యక్రమం చేపట్టాం. రక్తదానం ప్రాణాలను కాపాడటమే కాదు, మానవత్వం పట్ల మన కర్తవ్యాన్ని చాటిచెబుతుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర సహాయ మంత్రి హర్ష్ మల్హోత్రా, కేబినెట్ సహచరులు ఆశిష్ సూద్, మంజిందర్ సింగ్ సిర్సా, ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఇదే స్ఫూర్తితో, తన నియోజకవర్గమైన షాలిమార్ బాగ్‌లో గిగ్ వర్కర్ల కోసం ఏర్పాటు చేసిన 'నమో శ్రామిక్ సేవా కేంద్రాన్ని' కూడా సీఎం ప్రారంభించారు. ఈ కేంద్రం కార్మికులకు విశ్రాంతి స్థలంగానే కాకుండా, రిజిస్ట్రేషన్, రెన్యూవల్, పథకాల సమాచారం, క్లెయిమ్‌లకు సహాయం వంటి సేవలను ఒకేచోట అందిస్తుంది. "దేశంలోని కార్మికుల గౌరవం, భద్రత, సంక్షేమానికి ప్రధాని మోదీ ఎల్లప్పుడూ అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. ఆయన స్ఫూర్తితోనే ఈ కేంద్రం ఏర్పాటు చేశాం" అని సీఎం తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులకు విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలంగాణను ప్రపంచం గర్వించే రాష్ట్రంగా తీర్చిదిద్దుదాం

ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రజల స్వేచ్ఛ, ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడిన యోధులకు నివాళులు అర్పిస్తూ తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు ఆత్మగౌరవం, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం ప్రజా పాలనకు పునాదులని సీఎం పేర్కొన్నారు. రైతుకు భరోసా, మహిళలకు ఆర్థిక స్వావలంబన, అట్టడుగు వర్గాలకు న్యాయం, పేదలకు నాణ్యమైన విద్యా వైద్యం, యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతు సంక్షేమానికి ప్రాధాన్యం రూ.2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేసి రూ.20,616 కోట్లు విడుదల చేశామని, 25.35 లక్షల రైతు కుటుంబాలకు ప్రయోజనం కలిగిందని తెలిపారు. రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లకు పైగా రైతుల ఖాతాల్లో జమ చేశామని, సన్నాలకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లించామని చెప్పారు. 32 నెలల్లో వ్యవసాయం, రైతు సంక్షేమానికి దాదాపు రూ.1.72 లక్షల కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. భూ భారతి చట్టం ద్వారా భూ పరిపాలనలో సంస్కరణలు చేపట్టామని, భూధార్, ఏఐ ఆధారిత భూమిత్ర సేవలను ప్రారంభించామని తెలిపారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన వాటా కోసం న్యాయపోరాటం కొనసాగిస్తున్నామని, పాలమూరు--రంగారెడ్డి, సీతారామ ఎత్తిపోతలు, ఎస్ఎల్‌బీసీ తదితర ప్రాజెక్టుల పనులను వేగవంతం చేస్తున్నామని అన్నారు. మహిళా సాధికారతకు చర్యలు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని సీఎం తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని, దీంతో మహిళలకు రూ.12,385 కోట్ల మేర ప్రయాణ ఖర్చు ఆదా అయిందన్నారు. గృహజ్యోతి పథకం కింద 53 లక్షలకు పైగా కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 43 లక్షలకు పైగా కుటుంబాలకు రూ.500కే వంటగ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని చెప్పారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా 1.68 లక్షల మంది ఆడబిడ్డలకు రూ.4,709 కోట్ల సహాయం అందించామని తెలిపారు. సామాజిక న్యాయానికి పెద్దపీట సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అంశాలపై కుల సర్వే నిర్వహించామని సీఎం తెలిపారు. సర్వే గణాంకాల ఆధారంగా విద్య, ఉపాధి, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను శాసనసభలో ఆమోదించి రాష్ట్రపతి ఆమోదానికి పంపామని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వర్గీకరణ చేపట్టామని, ఫిబ్రవరి 4ను తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని సీఎం తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులు ప్రారంభించామని, విద్యార్థులకు ఉదయం అల్పాహారం, పాలు అందించేందుకు రూ.927 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 5.19 లక్షల మందికి రూ.2,526 కోట్ల సహాయం అందించామని తెలిపారు. గోషామహల్‌లో రూ.2,700 కోట్లతో కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం ప్రారంభమైందన్నారు. యువతకు ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధి 72 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను పారదర్శకంగా పూర్తి చేశామని సీఎం తెలిపారు. యువతలో నైపుణ్యాలను పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని, ఐటీఐలను అధునాతన సాంకేతిక కేంద్రాలుగా అభివృద్ధి చేశామని చెప్పారు.

## ఆంజనేయ స్వామి నగర్‌లో వెల్లివిరిసిన సేవాభావం

### ఘనంగా సామూహిక అల్పాహార వితరణ.. తరలివచ్చిన కాలనీవాసులు

### చిన్నటేకూరు రవి కుటుంబ సభ్యుల ఔదార్యంపై ప్రశంసల జల్లు

పల్లె వెలుగు, కర్నూలు బ్యూరో: కల్లూరు మండల కేంద్రంలోని శ్రీ గోడల ఆంజనేయ స్వామి



నగర్‌లో గురువారం ఆధ్యాత్మిక పరిమళం, సేవా నిరతి వెల్లివిరిశాయి. స్థానిక శ్రీ గోడల ఆంజనేయ స్వామి భక్త బృందం ఆధ్వర్యంలో కాలనీవాసులకు ఏర్పాటు చేసిన సామూహిక అల్పాహార వితరణ మహోత్సవం అత్యంత ఘనంగా, వైభవంగా జరిగింది.

సేవయే పరమావధిగా..: ఈ సేవా కార్యక్రమానికి ప్రముఖ దాతలు చిన్నటేకూరు రవి, వారి ధర్మపత్ని మల్లేశ్వరి, కుమార్తెలు మంజు, శ్రీలేఖ, జోష్ణ, కుమారుడు అరవింద్, కుటుంబ సభ్యుడు మగ్ను ప్రత్యేకంగా విచ్చేసి అల్పాహార ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. కాలనీవాసులందరికీ నోరూరించే వేడివేడి ఇడ్లీ, వడలను తమ చేతుల మీదుగా వడ్డించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. వెల్లువెత్తిన ఆశీస్సులు -- మతసామరస్యానికి ప్రతీక:

ఈ కార్యక్రమానికి కాలనీవాసులు, భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి ప్రసాదాన్ని స్వీకరించారు. నిస్వార్థంగా సేవాకార్యక్రమాన్ని చేపట్టిన రవి దంపతులతో పాటు వారి కుమార్తెలు మంజు, శ్రీలేఖ, జోష్ణ, కుమారుడు అరవింద్, కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలతో నిండునూరేళ్లు వర్ధిల్లాలని కాలనీ పెద్దలు, ప్రజలు మనస్ఫూర్తిగా దీవించారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పాల్గొనడంతో కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రముఖులు శేఖర్ రెడ్డి, అన్వర్ బాషా, షేక్షావలి, కాశమ్మ, వీరేష్, మౌలాలితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు, కాలనీవాసులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## జగజ్జనని నగర్ యూత్ ఆధ్వర్యంలో18/09/2026
# వినాయక నిమజ్జోత్సవ ఆహ్వానం.

పల్లె వెలుగు నంద్యాల రూరల్.నంద్యాల పట్టణం జగజ్జనని నగర్ లో జగజ్జననినగర్



యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా 14 అడుగుల వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా 6వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పల్లె వెంకటసుబ్బయ్య వినాయక విగ్రహాన్ని దర్శించుకోవడం జరిగింది. రేపు నిమజ్జనోత్సవం సందర్భంగా మధ్యాహ్నం 3 గంటలకు లడ్డు వేలం పాట ఉంటుందని అనంతరం నిమజ్జనంకు బయలుదేరుతుందని జగజ్జనని నగర్ యూత్ మరియు నిర్వాహకులు తంబి, అశోక్, మల్లికార్జున,మన్సూర్,మరియు యూత్ తెలిపారు. నేడు గణేశునికి ప్రత్యేక పూజలు అనంతరం అన్న వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సుమారు 200 మంది భక్తులు పాల్గొనడం జరిగిందని వారు తెలిపారు.

## అంగన్వాడి కేంద్రంలో ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు




మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో ప్రధాని మోదీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం టీచర్ లక్ష్మీనారాయణమ్మ ఆధ్వర్యంలో కేంద్రంలోని చిన్నారుల చేత కేక్ కట్ చేయించి మోదీకి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ..అభివృద్ధిలో భారత్‌ను అగ్రభాగాన నిలబెట్టిన మార్గదర్శకులు ప్రధాని మోదీ అన్నారు.

## మహానందిలో ఫ్లోరింగ్ ఆధునికరణ మాజీమంత్రి సహకారం

మహానంది, పల్లె వెలుగు మహానంది క్షేత్రంలో బయటి కొనేర్ల వద్ద ఫ్లోరింగ్ ఆధునీకరణ పనులకు మాజీ మంత్రి సహకారం అందిస్తున్నట్లు ఈవో ఎన్. శ్రీనివాస రెడ్డి తెలిపారు.



గురువారం మహానంది క్షేత్రం నుండి ఒంగోలు పట్టణానికి బయలుదేరి వెళ్లారు. అక్కడ వారి నివాసంలో మాజీ మంత్రి సిద్ధా రాఘవరావు, సిద్ధా సూర్యప్రకాశరావు లను కలిశారు. క్షేత్రంలోని అక్కడ పరిస్థితులను వారికి తెలపడంతో గ్రానైట్ తో ఫ్లోరింగ్ వేయించడానికి సమ్మతి తెలిపారన్నారు. త్వరలో పనులు ప్రారంభిస్తామని వారు తెలిపినట్లు ఈవో తెలిపారు. అనంతరం ఈవో శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి జ్ఞాపికను అందజేయగా, వేద పండితులు రవిశంకర అవధాని, నాగేశ్వర శర్మలు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు, సిబ్బంది పాల్గొన్నారు.




## వినాయక మండపం వద్ద అగ్ని ప్రమాదం

మహానంది, పల్లె వెలుగు మహానందిలోని ఈశ్వర్ నగర్ కాలనీలో మహిళ గిరిజనలు నిర్వహించుకుంటున్న వినాయకుని మండపం వద్ద గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టినట్లు వినాయక కమిటీ సభ్యులు పేర్కొన్నారు. గురువారం తెల్లవారుజామున జరిగిన ఈ అగ్ని ప్రమాదంలో వినాయక మండపం చుట్టూ ఉన్న పరదాలు, పూజ సామాగ్రి, సౌండ్ బాక్సులు కాలిపోయినట్లు పేర్కొన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడ్డ వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ద

## కిష్టిపాడు, గోవిందిన్నే లో కురిసిన భారీ వర్షం

### రైతుల కన్నుల్లో ఆనందం ఎండకాస్తూనే వర్షం కురుస్తున్న దృశ్యం
### పొలాల్లో పారుతున్న వర్షపునీరు

దొర్నిపాడు సెప్టెంబర్ 17 పల్లె వెలుగు న్యూస్ వేసవిని తలపించేలా ఎండలు కాస్తూఉన్నట్టుండి ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకోని క్రిష్టిపాడు, డబ్ల్యూ. గోవిందిన్నె గ్రామంలో భారీ వర్షం కురిసింది. గత కొన్నినెలలుగా ఎన్నడూ లేని విధంగా వర్షం కురుడంతో రైతులు హర్షం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం



సాగయిన పత్తి, వరి, మిరప, కంది పంటలకు ఈ వర్షం ఎంతో ఊటర ఇచ్చిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఓవైపు ఎండ మరోవైపు వర్షం కురవడంతో స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

## ఫ్లోరోసెన్స్ గైడెడ్ మరియు రోబోటిక్ టెక్నాలజీతో క్యాన్సర్
# శస్త్రచికిత్సల్లో విప్లవాత్మక మార్పులు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. గత



దశాబ్దంలో క్యాన్సర్ చికిత్సలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి. ట్యూమర్ బయాలజీపై మెరుగైన అవగాహన పెరగడంతో, నేటి క్యాన్సర్ శస్త్రచికిత్సల లక్ష్యం కేవలం వ్యాధిని తొలగించడం మాత్రమే కాకుండా, రోగికి మంచి జీవన నాణ్యతను అందిస్తూ పూర్తి నయం చేయడం కూడా జరుగుతుందని హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ సీనియర్ సర్జికల్ ఆన్ ఆంకాలజిస్ట్ ఉ రోబోటిక్ సర్జన్ డాక్టర్ రాజేష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా సూర్య గ్రాండ్ హోటల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ మార్పులో అత్యంత ముఖ్యమైన సాంకేతిక ఆవిష్కరణలలో ఒకటి రోబోటిక్ శస్త్రచికిత్స మరియు ఫ్లోరోసెన్స్ గైడెడ్ సర్జరీ ద్వారా కూడా నిర్వహిస్తారని అన్నారు. ఈ ఆధునిక టెక్నాలజీలు అత్యంత ఖచ్చితత్వం, తక్కువ టిష్యూ డ్యామేజ్, తక్కువ రక్తనష్టం మరియు వేగవంతమైన కోలుకునే అవకాశాలను అందిస్తున్నాయి.

హై–డెఫినిషన్ 3డి విజన్, ట్రెమర్–ఫ్రీ ఇన్‌స్ట్రుమెంట్స్, మరియు మనిషి చేతి కదలికలను అనుకరించే వ్రస్టేడ్ యూనిట్రూమెంట్ ద్వారా క్లిష్టమైన శస్త్రచికిత్సలను అత్యంత నైపుణ్యంతో నిర్వహించవచ్చు అన్నారు.

సాధారణంగా చెప్పాలంటే, పెద్ద కోతలు లేకుండా కేవలం 8 యం యం చిన్న రంధ్రాల ద్వారా శస్త్రచికిత్స నిపుణుడు తన చేతులు శరీరం లోపల పనిచేస్తున్నట్లుగా ఆపరేషన్ చేయగలుగుతారు. దీని వలన రోగికి తక్కువ నొప్పి, చిన్న మచ్చలు, తక్కువ రక్తనష్టం కలుగుతుందని తెతెలిపారు.

ఇంకా స్మార్ట్ టెక్నాలజీ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కలయికతో శస్త్రచికిత్సలు మరింత ఖచ్చితంగా, సురక్షితంగా మారుతున్నాయి.

"మహిళల క్యాన్సర్లలో రోబోటిక్ సర్జరీ."

మహిళల క్యాన్సర్లలో, ముఖ్యంగా గర్భాశయ మరియు అండాశయ క్యాన్సర్లలో, రోబోటిక్ శస్త్రచికిత్స గొప్ప ఫలితాలను ఇస్తోంది. రాడికల్ ఐస్ ట్రక్ టామ్ మరియు లాంప్ మోడ్ డిసెక్షన్ వంటి క్లిష్టమైన ఆపరేషన్లు సురక్షితంగా చేయవచ్చు అన్నారు. గతంలో 4--5 రోజుల ఆసుపత్రి ఉండాల్సి వచ్చేది; ఇప్పుడు చాలామంది రోగులను 24 గంటల్లోనే డిశ్చార్జ్ చేయవచ్చు.

రొమ్ము క్యాన్సర్‌లో ఫ్లోరోసెన్స్ గైడెడ్ సర్జరీ

రొమ్ము క్యాన్సర్ చికిత్సలో కూడా ఫ్లోరోసెన్స్ గైడెడ్ టెక్నాలజీ కొత్త దిశను చూపుతోంది. ప్రత్యేకమైన డై ఇంజెక్షన్ ఇచ్చిన తర్వాత, క్యాన్సర్ నుండి మొదట ప్రభావితమయ్యే సెంటినెల్ లింఫ్ నోడ్స్ ప్రత్యేక కెమెరా ద్వారా స్పష్టంగా కనిపిస్తాయి.

దీని వలన అవసరమైన లింఫ్ నోడ్స్‌ను మాత్రమే ఖచ్చితంగా తొలగించవచ్చు. గతంలో లాగే అన్ని లింఫ్ నోడ్స్ తొలగించాల్సిన అవసరం తగ్గి, చేతి వాపు , నొప్పి మరియు ఇతర సమస్యలు గణనీయంగా తగ్గుతాయి. ఇది రోగి జీవన నాణ్యతను మరింత మెరుగుపరుస్తుంది.

యూరాలజీ క్యాన్సర్లలో సరికొత్త మార్పులు

ప్రోస్టేట్, బ్లాడర్, కిడ్నీ మరియు అడ్రినల్ ట్యూమర్ల చికిత్సలో రోబోటిక్ టెక్నాలజీ పెద్ద మార్పు తీసుకొచ్చింది.

ప్రోస్టేట్ మరియు బ్లాడర్ క్యాన్సర్లలో పెల్విస్ ప్రాంతం చాలా ఇరుకుగా ఉండటం వల్ల ఓపెన్ సర్జరీ క్లిష్టంగా ఉండేది. ఇప్పుడు రోబోటిక్ సర్జరీ ద్వారా మెరుగైన నర్వ్ ప్రెషర్ వేషన్ సాధ్యమై, యూరినరీ కంటెన్స్ మరియు సెక్సువల్ ఫంక్షన్ మెరుగ్గా కాపాడవచ్చు.

కిడ్నీ క్యాన్సర్లలో రోబోటిక్ సర్జరీ వలన పర్షియల్ నెఫ్రి టోమి ఎక్కువగా చేయగలుగుతున్నాం. అంటే కేవలం ట్యూమర్ ఉన్న భాగాన్ని మాత్రమే తొలగించి, మిగిలిన ఆరోగ్యకరమైన కిడ్నీని కాపాడటం సాధ్యమవుతోంది. దీని వలన పూర్తి కిడ్నీ తొలగించాల్సిన అవసరం తగ్గి, క్యాన్సర్ నియంత్రణలో ఎలాంటి రాజీ లేకుండా మంచి ఫలితాలు సాధించవచ్చు అని తెలిపారు.

అడ్రినల్ ట్యూమర్లలో కూడా తక్కువ రక్తనష్టం, చిన్న గాయాలు, వేగవంతమైన కోలుకోవడం వంటి ప్రయోజనాలతో సురక్షితంగా శస్త్రచికిత్సలు చేయవచ్చు.

కోలోరెక్టల్ క్యాన్సర్లలో ఖచ్చితత్వం.

కోలోరెక్టల్ క్యాన్సర్లలో ఈ టెక్నాలజీ పెద్ద మార్పు తీసుకొచ్చింది. ట్యూమర్‌ను ఖచ్చితంగా గుర్తించి తొలగించడం వల్ల చాలాసార్లు పర్మిట్ కొలెస్ట్రామి అవసరం లేకుండా చేయగలుగుతున్నాం.

స్మార్ట్ స్టాప్లర్ ఫైర్ టెక్నాలజీ ద్వారా బోవేల్ ఎండ్స్ (ఫెండ్స్) ను మరింత సురక్షితంగా కలపవచ్చు. లీకేజ్ ప్రమాదం తగ్గి, మెరుగైన నర్వ్ ప్రెషర్ వేషన్ వలన యూరినరీ మరియు సెక్సువల్ క్వాలిటీ ఆఫ్ లైఫ్ కూడా బాగుంటుందని తెలిపారు. ఛాతి క్యాన్సర్ శస్త్రచికిత్సల్లో కొత్త యుగం. ఛాతి శస్త్రచికిత్సలలో కూడా ఇప్పుడు పెద్ద కోతలు వేసే రోజులు పోయాయి. గతంలో లాంగ్ సర్జరీ కోసం జెస్ట్ ఓపెన్ చేసి 7--10 రోజుల హాస్పిటల్ స్టే ఉండేది. ఇప్పుడు 8 ఏం ఏం చిన్న ఫోర్టస్ ద్వారానే సురక్షితంగా లంగ్ సర్జరీ చేయవచ్చుని అన్నారు.. ఫైర్ ఫ్లై టెక్నాలజీ -- క్యాన్సర్‌ను వెలుగులో చూపించే సాంకేతికత

ఫ్రీ ఫ్లై ఫ్లవర్ సెన్స్ ఇమేజింగ్ అనేది మరో అద్భుతమైన టెక్నాలజీ. ప్రత్యేక డై ఇంజెక్షన్ తర్వాత క్యాన్సర్ టిష్యూలు లేదా లింఫాటిక్ మార్గాలు గ్లో అవ్వడం ద్వారా వాటిని మరింత స్పష్టంగా గుర్తించవచ్చు. సెంటినల్ లాంప్ మోడ్ మ్యాపింగ్ కూడా మరింత ఖచ్చితంగా చేయగలుగుతున్నాం. రోగులకు కలిగే ప్రధాన ప్రయోజనాలు. తక్కువ నొప్పి, తక్కువ రక్తనష్టం, తక్కువ ఆసుపత్రి రోజులు త్వరగా పనికి తిరిగి వెళ్లే అవకాశం. మెరుగైన జీవన నాణ్యత. తక్కువ మచ్చలు. కుటుంబ, భావోద్వేగ మరియు ఆర్థిక ఒత్తిడి తగ్గడం. ఈ విధంగా రోబోటిక్ మరియు ఫ్లోరోసెన్స్ గైడెడ్ టెక్నాలజీలు క్యాన్సర్ శస్త్రచికిత్సలను కేవలం వ్యాధి నివారణకే పరిమితం చేయకుండా, రోగి జీవన నాణ్యతను కాపాడే దిశగా ముందుకు తీసుకెళ్తున్నాయి.

"క్యాన్సర్‌ను నయం చేయడమే కాదు, రోగి జీవితాన్ని మరింత మెరుగ్గా మార్చడం కూడా ఆధునిక శస్త్రచికిత్సల లక్ష్యం అని అన్నారు."

## రూ. 1.51 కోట్లతో టేక్కే వ్యవసాయ మార్కెట్ యార్డు సమగ్ర అభివృద్ధి: మంత్రి ఎన్ఎండి ఫరూక్.

- ఘనంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.
- రైతులు, వ్యాపారుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం.
- మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు ఆధ్వర్యంలో ఘన స్వాగతం.




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని టేక్కే వ్యవసాయ మార్కెట్ యార్డును అన్ని హంగులతో ఆధునీకరించి వ్యాపారులు, రైతులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు . గురువారం నంద్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, రాష్ట్ర మార్కెట్ యార్డ్ చైర్మన్ల సంఘం అధ్యక్షుడు గుంటుపల్లి



హరిబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి ఫరూక్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని రూ. 151.00 లక్షల (రూ. 1.51 కోట్లు) వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శాస్త్రోక్తంగా భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు.

రూ. 151 లక్షలతో చేపట్టే ప్రధాన పనులు

**ఆఫీస్ భవనం, కాంపౌండ్ వాల్, జి.ఐ షీట్స్ నిర్మాణం.**

టేక్కే మార్కెట్ యార్డు ముందు భాగమున ఉన్న 20 దుకాణాల (షాపుల) పునర్నిర్మాణం( మరమ్మత్తులు) యార్డు ఆవరణలో సి.సి. రోడ్లు మరియు కొత్తగా 9 షాపుల నిర్మాణం జరిగింది.

ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎండి. ఫరూక్ మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు, మార్కెట్ యార్డుల పటిష్టత కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఎన్నో ఏళ్లుగా శిథిలావస్థకు చేరిన షాపులను తిరిగి నిర్మించడంతో పాటు, నూతన దుకాణాలు, మౌలిక వసతులు కల్పించడం ద్వారా వ్యాపార కార్యకలాపాలు మరింత పుంజుకుంటాయని అన్నారు . నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పనులు పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు మాట్లాడుతూ రైతులు, వ్యాపారుల సమస్యలను గుర్తించి వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో మార్కెట్ యార్డును జిల్లాలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, అడ్వకేట్ రామచంద్రరావు, వైస్ చైర్మన్ దివ్యాల రంగ ప్రసాద్ , కోమలి మధు, మునియార్ ఖలీల్, స్వామి నాయక్, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు , పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు, నంద్యాల వ్యవసాయ శాఖ ఏడీఏ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబరు 17 చరిత్రకు మతం రంగు పులిమే ప్రయత్నం జరుగుతోంది: కవిత

రాజ్యమేలుతున్న అరాచక శక్తులను గద్దె దించుతామని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. సెప్టెంబర్ 17ను పురస్కరించుకుని బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17 తెలంగాణ పౌరుషానికి, పోరాట పటిమకు, త్యాగాల చరిత్రకు నిదర్శనమన్నారు. అయితే ఈ చారిత్రక రోజును కాంగ్రెస్, బీజేపీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరిస్తున్నాయని విమర్శించారు.తెలంగాణ విలీనానికి స్టేట్ కాంగ్రెస్ పోరాటమే కారణమని సీఎం చెబుతున్నారని, అది వాస్తవం కాదని కవిత అన్నారు. సంస్థానాల్లో పోరాటం చేయడం తమ విధానం కాదని అప్పట్లో మహాత్మా గాంధీ చెప్పిన విషయాన్ని ఆమె గుర్తుచేశారు. నిజాం ప్రభుత్వం పేదలకు ఇచ్చిన 10 లక్షల ఎకరాల భూమిని భారత యూనియన్‌లో విలీనం తర్వాత కాంగ్రెస్ తిరిగి జమీందార్లకు అప్పగించిందని ఆరోపించారు. బీజేపీ తీరుపైనా కవిత మండిపడ్డారు.

# రెండు సైబర్ నేరాలు చేదించిన నంద్యాల జిల్లా పోలీసులు .

**ఇద్దరు నిందితుల అరెస్ట్ తో పాటు 04 మొబైల్ ఫోన్లు, ల్యాప్ టాప్, మరియు రూ.25,00,000/- నగదు స్వాధీనం.**






పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లా కోవెలకుంట్ల సర్కిల్ పరిధిలోని సంజామల పోలీస్ స్టేషన్ మరియు రేవనూరు పోలీస్ స్టేషన్లలో నమోదైన సైబర్ నేరాల కేసుల్లో ప్రమేయం ఉన్న ఇద్దరు నిందితులను నేడు జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ సూచనలతో ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పోలీసు అధికారి శ్రీనివాసరావు పర్యవేక్షణలో, కోవెలకుంట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి. హనుమంతు నాయక్ తన సిబ్బందితో కలిసి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు.

నిందితుల వద్ద నుండి 04 మొబైల్ ఫోన్లు, ల్యాప్ టాప్ ఒకటి మరియు రూ.25,00,000/- నగదు స్వాధీనం చేసుకున్నారు.

నిందితుల వివరాలు:

1.కొలుసు శ్రీకాంత్, వయసు 47 సంవత్సరాలు, తండ్రి అప్పారావు ఇంటి నెంబర్ 38, వసంత విహార్, ధర్మపురి విజయనగరం టౌన్ మరియు జిల్లా,

2.సనపాల సాయి ప్రకాష్ నాయుడు ఏ ప్రకాష్ 29 సంవత్సరాలు తండ్రి సీతారామమూర్తి, జగనన్న కాలనీ, 8వ లైను ఒన కూరు విజయవాడ సిటీ.

**సంజామల పోలీస్ స్టేషన్ కేసు వివరాలు**

ఫిర్యాదుదారుడు దన్నాడ మల్లికార్జున (34 సంవత్సరాలు), తండ్రి పెద్ద సంజప్ప, సంజామల మండలం కానాల గ్రామానికి చెందినవారు. ఆయన సాఫ్ట్వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. 02.12 20 24 వ తేదిన ఇన్స్టాగ్రామ్లో స్టాక్ మార్కెట్కు సంబంధించిన ఒక ప్రకటనను చూసి దానిని ఓపెన్ చేయగా, " ఆర్య ప్రాజెక్ట్ పల్స్ ఎక్స్ బీ " అనే వాట్సాప్ గ్రూపులో చేరితే స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టి అధిక లాభాలు పొందవచ్చని మోసగాళ్లు నమ్మించారు.

వారు ఫిర్యాదుదారునికి ప్రత్యేకంగా ఒక పెట్టుబడి ఖాతా సృష్టించి, 02.12.2024 నుండి వివిధ తేదీలలో వేర్వేరు బ్యాంకు ఖాతాలకు డబ్బులు బదిలీ చేయించారు. ఈ విధంగా ఫిర్యాదుదారు మొత్తం రూ.22,80,000/- పెట్టుబడిగా చెల్లించారు. తర్వాత అతని పెట్టుబడి ఖాతాలో రూ.1,44,83,796/- ఉన్నట్లు తప్పుడు వివరాలు చూపించారు. ఆ మొత్తాన్ని విత్డ్రా చేసుకోవాలని అడిగినప్పుడు, మరో రూ.25,00,000/- ట్యాక్స్ క్రింద చెల్లించాలని డిమాండ్ చేశారు. మోసపోయినట్లు గుర్తించిన ఫిర్యాదుదారు వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్లైన్ 1930కు సమాచారం ఇచ్చి, అనంతరం సంజామల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా 2025 జనవరి నెలలో కేసు నమోదు చేయబడింది.

**కేసు--2 (రేవనూరు పోలీస్ స్టేషన్)**

ఫిర్యాదుదారుడు కె. చరణ్ రాజ్ (29 సంవత్సరాలు), తండ్రి కొడవటి సుబ్బరాయుడు, రేవనూరు గ్రామానికి చెందినవారు. ఆయన ఆటో డ్రైవర్గా జీవనం సాగిస్తున్నారు. ఆయన తండ్రి ఆర్టీసీ డ్రైవర్గా పనిచేసి ప్రస్తుతం అనారోగ్య కారణంగా ఇంటి వద్ద ఉన్నారు. ఆయన ఉద్యోగానికి తన కొడుకు అయిన పిర్యాదు దారుడికి ఇవ్వాలంటే గతంలో తీసుకున్న రుణాన్ని పూర్తిగా చెల్లించాలని ఆర్టీసీ వాళ్ళు కోరగా 23.12.2025న కోవెలకుంట్ల ఎస్బీఐ మెయిన్ బ్రాంచ్లో పిర్యాది దారుడు బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి రూ.5,24,000/- రుణం పొందారు. ఆ మొత్తం ఆయన ఖాతాలో జమ అయిన వెంటనే, సైబర్ నేరగాళ్ళు ఫిర్యాదుదారుని వాట్సాప్ ఏపీకె ఫైల్స్ పంపించి అది ఓపెన్ చేయగానే సెల్ ఫోన్ హ్యాక్ అయ్యాక ఫిర్యాదుదారుని అకౌంట్లో ఉన్న డబ్బులు ఆటోమేటిక్ గా నిందితులు సేకరించిన వేర్వేరు అకౌంట్ల ద్వారా నిందితులు డబ్బులు డ్రా చేసుకున్నారు . ఈ ఘటనపై 21.11.2025న రేవనూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయబడింది.

ఒకటవ నిందితుడు రాష్ట్రంలో కొంతమంది ఏజెంట్ల ద్వారా వివిధ ప్రాంతాల్లో ఉన్న వ్యక్తుల వద్ద నుండి బ్యాంకు కరెంట్ అకౌంట్లు సేకరించి దానికి సంబంధించినటువంటి సిమ్ములను మరియు అకౌంట్ నెంబర్లను ఇతని పైనున్న వారికి ఇస్తారు. వారు కొత్త కొత్త యాప్ లతో ఇన్స్టాగ్రామ్ లో ఇన్వెస్ట్మెంట్ గురించి యాడ్స్ ఇచ్చి ఎవరైనా చూసినట్లయితే వారిని వాట్సాప్ గ్రూప్ లోకి తీసుకొని పెట్టుబడులు గురించి తెలిపి వారికి అకౌంటు ఒకటి ఏర్పాటు చేసి వల్ల కంట్రోల్ లో పెట్టుకొని డబ్బులు వేయించుకుంటారు ఆ రెట్టింపు అయినట్లు చూపిస్తారు, తర్వాత గ్రహించి పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేస్తారు.

మరొక తరహా నేరమేమంటే ఏపీకె ఫైల్స్ సెల్ ఫోన్ లకు పంపించి అది ఓపెన్ చేయగానే సెల్ ఫోన్ హ్యాక్ అయ్యాక వారి అకౌంట్లో ఉన్న డబ్బులు ఆటోమేటిక్ గా నిందితులు సేకరించిన కరెంట్ అకౌంట్ కు డబ్బులు వేస్తారు. అక్కడి నుండి వేర్వేరు అకౌంట్ల ద్వారా నిందితులు డబ్బులు డ్రా చేసుకుంటారు.

వీరు అమాయకుల నుండి బ్యాంకు కరెంట్ అకౌంట్ లు చేపించి తీసుకోవడం, వీరు సైబర్ నేరానికి పాల్పడి భాదితుల అకౌంట్ నుండి వీరు అమాయకుల నుండి తీసుకున్న బ్యాంకు అకౌంట్ లోకి డబ్బులు వేయుంచుకొని తీసుకుంటారు.

ఈ రెండు కేసులపై కోవెలకుంట్ల ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సమగ్ర దర్యాప్తు నిర్వహించి, నిందితుల ఆచూకీ కనుగొని ఈరోజు అనగా 17.09.2026 న ఉదయం 10.30 గంటలకు వారిని అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుండి నగదు రూ.25,00,000/- మరియు మొబైల్ ఫోన్లను, ల్యాప్ టాప్ ను స్వాధీనం చేసుకోవడమైనది.

ఈ కేసులో దర్యాప్తు అధికారి అయిన పి. హనుమంత నాయక్, సిఐ, కోవేలకుంట్ల, సి. రమణయ్య, ఎస్సై సంజామల మరియు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ కె.వేణుగోపాల్ రెడ్డి, కానిస్టేబుల్ ఎన్.మాలిక్ , హోం గార్డు డ్రైవర్ లు ఎం. బాబురామయ్య, మహేశ్వర రెడ్డి అందరూ కూడా టెక్నికల్ గా దర్యాప్తు చేసి ముద్దాయిలను చాకచక్యంగా పట్టుకోవడం అయినది. వీరందరినీ జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీఎస్ అభినందించినారు.

# పశ్చిమ కర్నూలు మండలాలకు సకాలంలో తాగునీరు అందించాలి.

- **ఎల్ఎల్సీ కాలువ నుంచి వంకలకు నీరు విడుదల చేయాలి.**
- **ఏపీ స్టేట్ కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప.**

ఆదోని (పల్లె వెలుగు): కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలోని మండలాలు, గ్రామాల ప్రజలకు సకాలంలో తాగునీరు అందించి ప్రజలను ఆదుకోవాలని ఏపీ స్టేట్ కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప అధికారులను కోరారు.

జిల్లా పరిషత్ చైర్మన్ అధ్యక్షతన ఉమ్మడి కర్నూలు జిల్లా కలెక్టర్లు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎమ్మెల్యేలు, కర్నూలు ఎంపీ తదితరుల పాల్గొనడంతో జిల్లా పరిషత్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాన్వి దేవేంద్రప్ప పశ్చిమ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

ముందుగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పశ్చిమ కర్నూలు ప్రాంతంలోని చిప్పగిరి, ఆలూరు, ఆలహర్వి, హొళగుంద, ఆదోని-1, ఆదోని-2, కౌతాళం మండలాల పరిధిలోని 196 గ్రామాల ప్రజలకు తాగునీరు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



అలాగే తుంగభద్ర ఎల్ఎల్సీ కాలువకు 227 లింక్ కింద ఆదోని మండలం బసాపురం గ్రామ సమీపంలో ఉన్న గర్జివంక విషయాన్ని కూడా సమావేశంలో ప్రస్తావించారు. ఈ వంక పరిధిలో సుమారు పది గ్రామాలు ఉన్నాయని, ఎల్ఎల్సీ కాలువ నుంచి కొంత నీటిని వంకలోకి విడుదల చేస్తే ఆయా గ్రామాల ప్రజలతో పాటు పశువులు, వన్యజీవులకు కూడా తాగునీటి సౌకర్యం కలుగుతుందని తెలిపారు. ఎల్ఎల్సీ పరిధిలోని వంకలకు అవసరమైన మేరకు నీటిని విడుదల చేస్తే పశువులకు తాగునీటితో పాటు మేతకు గడ్డి లభించే అవకాశం ఉంటుందని దేవేంద్రప్ప సూచించారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు, పశువులు ఎదుర్కొంటున్న నీటి ఇబ్బందులు కొంతవరకు తగ్గుతాయని వివరించారు. దేవేంద్రప్ప చేసిన విజ్ఞప్తిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. పశ్చిమ ప్రాంతంలోని గ్రామాలకు తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## జీవితం ?జీవితం అంటే ఇతరుల కోసం జీవించడమే

# బిస్వామి వివేకానంద బి

పల్లె వెలుగు:జీవితం అంటే అనుభవాల సమాహారం సుఖ దుఃఖాల కలయిక నిరంతరం సాగే ప్రయాణం ఆదరణలు అవమానాలు ఉత్థాన పతనాలు అవహేళనలు అభినందనలు జీవితం అంటే శ్వాసించడం కాదు ప్రతిక్షణాన్ని మనస్ఫూర్తిగా ఆస్వాదించడం ఓపికతో భరించడం అనుభవించడం పాఠాలు గుణపాఠాలు నేర్చుకోవడం ప్రవర్తన మార్చుకోవడం మారిపోవడం నిన్నటి గాయాలను దాటుకుంటూ రేపటి గమ్యం వైపు అడుగులు వేయడం కుంగుబాటుతో కుదేలు కాకుండా చైతన్య ప్రవంతిగా ముందుకు సాగడం చీకట్లను పారదోలి వెలుతురు వైపు దిక్సూచిగా నిలవడం జీవితం అంటే ఇతరుల హృదయాలను గెలవడం .చెడు విషయాలను వదలడం సంతోషాలను పంచుకోవడం ఆత్మీయత అభిమానం ఆర్థత పెంచుకోవడం బాధలను పంచుకోవడం బాధ్యతగా ప్రవర్తించడంసానుకూలంగా స్పందించడంపడిపోయిన ప్రతి సారి నూతన బలంతో విజృంభించడం ఆకాశమంత ఎత్తుకు ఎదగాలనే సంకల్పం జీవితం అంటే కష్టాల కడలిలో కొట్టుమిట్టాడే పడవ కాదు తుపానును ఎదురించి సాగే ధైర్య నౌక జీవితం ఒక చదరంగం ఆట ఆటలో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి ఓటమిని కూడా గెలుపుగా మార్చే వ్యూహమే జీవన తరంగం ఆపథలో అండగా నిలవడం ప్రేమను పంచుతూ ఆత్మీయతను పెంచుతూ సృష్టిలో ఒక మంచి జ్ఞాపకంగా మిగిలడమే జీవితం మనుషులందరూ సమానమే ఒకరికి ఒకరు సాయం చేసుకోవాలి కానీ హాని చేసుకోకూడదు దోచుకోకూడదు బతుకు బతికించు అన్న భావన ప్రతి ఒక్కరిలో ఉన్నపుడే జీవిత సార్ధకత సిద్ధిస్తుంది.మనిషిగా మానవీయతను ఛాటడం ఆపన్నులను ఆదుకోవడం పరోపకారం జనహితమే అభిమతంగా సాగే జీవితమే ధన్యం.జీవితం అంటే బతకడమే కాదుఇతరులను బతికేట్లు చేయడంబతుకు బతికించు జీవితాన్ని జయించు ప్రగతి పురోగతికి మార్గదర్శివై స్ఫూర్తిదాతవై నవ చరిత్రను నిర్మించాలి.నేదునూరి కనకయ్య రచయిత కాలమిస్ట్ కరీంనగర్.

# విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి.

**విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలి.**
**హాస్టళ్లలో నాణ్యమైన వసతులతో పాటు పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలి.**
**వసతి గృహ సంక్షేమ శాఖ అధికారులు వసతి గృహాలను నిరంతరము పర్యవేక్షించాలి : జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తూ, వారికి నాణ్యమైన విద్యను అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు.

గురువారం జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల నిర్వహణ, విద్యార్థుల భద్రత, విద్య, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, మౌలిక వసతులు, రికార్డుల నిర్వహణ, ఆర్థిక వ్యవహారాలు, సంక్షేమ కార్యక్రమాలపై శివారెడ్డి డిప్యూటీ డైరెక్టర్, సోషల్ వెల్ఫేర్ (నోడల్ ఆఫీసర్), పిఓ, ఐటీడీఏ శ్రీశైలం,కన్వీనర్, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ , జాకీర్ హుస్సేన్ బీసీ వెల్ఫేర్, హుస్సేనయ్య ట్రైబల్ వెల్ఫేర్,సబియా పర్వీన్ మైనారిటీ, రైస్ ఫాతిమా వికలాంగుల శాఖ,గీత డిసిఓ, రెసిడెన్షియల్ స్కూల్స్, డిఇఓ జనార్దన్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు వికలాంగుల శాఖ వసతి గృహాల అధికారులు, మోడల్ స్కూల్స్, కేజీబీవీ స్కూల్స్, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రిన్సిపాల్ మరియు ఆశ్రమ పాఠశాలల వార్డెన్లు, ప్రిన్సిపాల్ ల తో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వసతి గృహాలను సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ శాఖల అధికారులు హాస్టళ్లను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. వసతి గృహాలను కనీస మౌలిక సదుపాయాలు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని విద్యార్థులకు స్వచ్ఛమైన, కాచి చల్లార్చిన తాగునీటిని విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. టాయిలెట్లు, పరిసరాల పరిశుభ్రతను నిరంతరం పర్యవేక్షిస్తూ, హాస్టళ్లలో పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలన్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం విద్యార్థులకు కడుపునిండా నాణ్యమైన, పౌష్టికాహారాన్ని అందించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా పాటించాలన్నారు. సమయానుకూలంగా భోజనం విద్యార్థులకు అందించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని విద్యార్థులు ఇతర విషయాల వైపు దృష్టి మరలకుండా చదువుపై పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించేలా చూడాలని తెలిపారు. విద్యార్థుల విద్యా ప్రగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, వారి పురోగతిని తల్లిదండ్రులకు తెలియజేయాలనీ అధికారులను ఆదేశించారు. పనితీరు సరిగా లేని వసతి గృహాలు పనితీరు మెరుగుపరచుకోవాలన్నారు. వసతి గృహాలలో పరిస్థితుల్లో ఆశించిన మార్పు కనిపించకపోతే, బాధ్యులైన అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యం, భద్రతతో పాటు వారి విద్యా పురోగతే ప్రధాన లక్ష్యంగా అన్ని సంక్షేమ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# చాపిరేవుల పీహెచ్సీలో

# "సేవా సంకల్ప్ అభియాన్" ప్రారంభం.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. సేవా సంకల్ప్ అభియాన్లో భాగంగా చాపిరేవుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు అసంక్రమిత వ్యాధుల నివారణ, ముందస్తు గుర్తింపు మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిపై విస్తృత అవగాహన కల్పించనున్నారు. ప్రధాన కార్యక్రమాలు ఊబకాయం ప్రత్యేక స్క్రీనింగ్ మధుమేహం, రక్తపోటు రోగులకు కాంప్లికేషన్ స్క్రీనింగ్ టెలి-మానస్ 14416పై అవగాహన తక్కువ ఉప్పు, నూనె, చక్కెర వినియోగంపై అవగాహన కల్పించారు. వృద్ధుల ఆరోగ్య సంరక్షణ సేవలపై అవగాహన క్యాన్సర్ ముందస్తు గుర్తింపు, సకాలంలో చికిత్సపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మార్గదర్శకత్వం

డా. శారదా భాయ్ -- జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి, నంద్యాల

డా. జగదీష్ చంద్ర రెడ్డి -- ఎఫ్డీపీ నోడల్ అధికారి

డా. శ్రీనివాసులు -- డీపీఎంఓ

అనిల్ కుమార్ రెడ్డి -- ఎన్సీడీ--సీడీ ప్రోగ్రామ్ అధికారి

డా. షహాలం, డా. ఉదయ సంధ్య -- పీహెచ్సీ వైద్యాధికారులు

"ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా -- ప్రతి ఒక్కరూ ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి" అని అధికారులు సూచించారు.

# వాహనదారుల భద్రతే లక్ష్యం

### కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :కర్నూలు నగరంలో వాహనదారులు, పాదచారుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ప్రధాన రహదారులు, కూడళ్లలో రోడ్ మార్కింగ్స్, సెంటర్ లైన్స్, ఎడ్జ్ లైన్స్, లేన్ లైన్స్, జీబ్రా క్రాసింగ్స్, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్



చల్లా ఓబులేసు తెలిపారు. గురువారం గాంధీ నగర్ సమీపంలోని శోభన్ బాబు కూడలి వద్ద జరుగుతున్న రోడ్ మార్కింగ్స్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో రవాణా వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు వాహనదారులు, పాదచారులకు స్పష్టమైన మార్గదర్శకత్వం కల్పించేందుకు రోడ్ మార్కింగ్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నగరపాలక సంస్థ సాధారణ నిధులు రూ.50 లక్షలతో 14 కూడళ్లు, ప్రధాన రహదారులపై అవసరమైన రోడ్ మార్కింగ్ పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం వినాయక ఘాట్ పరిశీలించారు. సెట్కూరు కార్యాలయం వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేసి, నిర్వాహకులకు పరిశుభ్రత, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించేలా సూచనలు చేశారు.

# నీళ్లులేక గణేశ్ నిమజ్జనానికి అవస్థలు!

### కొద్దిపాటి నీటిలోనే నిమజ్జనం.. పూర్తిగా మునగని గణేశ్ విగ్రహాలు



పాణ్యం సెప్టెంబర్ 17 పల్లె వెలుగు : మండల కేంద్రంలో గణేశ్ నిమజ్జనానికి నీటి కొరత తీవ్ర ఇబ్బందులకు దారితీసింది. నిమజ్జనానికి సరిపడా నీటి వసతి లేకపోవడంతో కొందరు నిర్వాహకులు ఉన్న కొద్దిపాటి ఎస్ఆర్బీసీ కాలువ నీటిలోనే గణేశ్ విగ్రహాలను నిమజ్జనం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో కొన్ని విగ్రహాలు పూర్తిగా నీటిలో మునగకుండానే కనిపించాయి. గణేశ్ నిమజ్జనం కోసం అధికారులు ఊరు ముందరి చెరువు వద్ద ఏర్పాట్లు చేసినప్పటికీ, కొందరు నిర్వాహకులు నీటి వసతి తక్కువగా ఉన్న ప్రాంతాల్లో నిమజ్జనం చేయడంపై భక్తులు అసంతృప్తి వ్యక్తం చేశారు. నిమజ్జన ప్రదేశంపై ముందుగానే నిర్వాహకులకు స్పష్టమైన సమాచారం ఇచ్చి, విగ్రహాలు పూర్తిగా నిమజ్జనం అయ్యేలా తగిన ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా నిమజ్జనానికి అనువైన ప్రదేశాన్ని ముందుగానే గుర్తించి, తగిన నీటి వసతి కల్పించాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

### గడివేముల మండల కేంద్రంలో ప్రశాంతంగా ముగిసిన

# వినాయక నిమజ్జనం వేడుకలు.

గడివేముల. పల్లె వెలుగు : గడివేముల మండల కేంద్రంలో గురువారం వినాయక



నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా మండల కేంద్రంలోని పురవీధుల్లో గణేష్ శోభాయాత్రలు మంగళ వాయిద్యాలు డబ్బులు ఊరేగింపు కోలాటాల మధ్య కనుల పండువగా సాగాయి. తొలుత అమ్మవారిశాలలో ప్రతిష్టించిన గణనాథుడిని మొదటగా నిమజ్జనం చేయగా, అనంతరం ఒక్కొక్కటిగా విగ్రహాలు చెరువులు, కాలువల వద్ద గంగమ్మ ఒడికి చేరుకున్నాయి. ఈ శోభాయాత్రల సందర్భంగా ఆయా మండపాలు, ప్రధాన కూడళ్ల వద్ద భక్తుల కోసం నిర్వాహకులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గడివేముల ఎస్ఐ సీ.సీ.నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో, మండల కేంద్రంలో వినాయక నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి..

# సేవా సంకల్ప్ పై గిరిజనులకు అవగాహన

బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 17 : సేవా సంకలప్ అభియాన్ కార్యక్రమం పై



వైద్య బృందం అవగాహన కార్యక్రమాన్ని చేపట్టింది. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం ప్రాథమిక కేంద్రం పరిధిలోని నాయిని చెరువు గూడెంలో గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సమీర మాట్లాడుతూ వ్యాధులు ము దరకముందే చికిత్సలు చేయించుకుని వ్యాధులను నియంత్రించుకోవాలని గిరిజనులకు సూచించారు. రక్తపోటు, ఊబకాయం, మధుమేహం వంటి వ్యాధులను ప్రారంభంలోనే గుర్తించేందుకు గిరిజనులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని వైద్యాధికారి సూచించారు. రక్తపోటు మధుమేహం బాధితులకు కాంప్లికేషన్ స్క్రీనింగ్ ఊబకాయం లకు ప్రత్యేక క్లీనింగ్ నిర్వహించడంతోపాటు క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించి సకాలంలో చికిత్సలు పొందవచ్చునని అన్నారు. వయోవృద్ధుల ఆరోగ్య సంరక్షణ మానసిక ఆరోగ్య సేవల కోసం టెలి మానస్ 14416 పై కూడా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కృష్ణా జలాలను సద్వినియోగం చేసుకునేలా దీర్ఘకాలిక ప్రణాళిక.

- తాగునీటి వృథాను అరికట్టి లీకేజీలను తక్షణమే సరిచేయాలి.
- కర్నూలు, నంద్యాల జిల్లాలకు తాగునీటి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలి.
- జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. కృష్ణా జలాలను సమర్థవంతంగా వినియోగించుకునేలా కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అవసరమైన రిజర్వాయర్ల నిర్మాణానికి దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆయన అధ్యక్షతన నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో వ్యవసాయం, తాగునీరు, నీటిపారుదల తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు, కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా పరిషత్ సీఈఓ సుధాకర్ రెడ్డి, ఆదోని ఎమ్మెల్యే డా. పార్థసారథి వాల్మీకి, ఉభయ జిల్లాల జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ కృష్ణా జలాల సద్వినియోగానికి దీర్ఘకాలిక ప్రణాళిక అవసరమన్నారు. కృష్ణా నది ద్వారా సముద్రంలోకి వెళ్తున్న నీటిని సమర్థవంతంగా ఒడిసిపట్టి సాగు, తాగునీటి అవసరాలకు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని చైర్మన్ సూచించారు. గుండ్రేవుల ప్రాజెక్టు రాష్ట్రాల మధ్య అంశంగా ఉన్నందున తెలంగాణ ప్రభుత్వంతో చర్చించి ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఎస్ఆర్బీసీ పరిధిలో రెండు జిల్లాలకు అవసరమైన నీటి కేటాయింపులు, నిల్వ సామర్థ్యాన్ని పెంచే చర్యలపై దృష్టి సారించాలన్నారు. శ్రీశైలం జలాశయంలో నీటిమట్టం 854 అడుగులకు చేరుకునేలోపే గోరుకల్లు, అవుకు తదితర రిజర్వాయర్లు, చెరువులను పూర్తి స్థాయిలో నింపుకునేలా ముందస్తు నీటి నిర్వహణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

**తాగునీటి వృథాకు అడ్డుకట్ట వేయాలి**

కర్నూలు, నంద్యాల జిల్లాల్లో తాగునీటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రతి గ్రామంలో నీటిని





పొదుపుగా వినియోగించేలా చర్యలు చేపట్టాలని చైర్మన్ సూచించారు. పైప్‌లైన్‌లు, కుళాయిల వద్ద ఏర్పడే లీకేజీలను నిరంతరం పర్యవేక్షిస్తూ తక్షణమే మరమ్మతులు చేపట్టాలని, అవసరమైన ప్రాంతాల్లో కొత్త కుళాయిలు ఏర్పాటు చేయాలన్నారు. ఫిర్యాదులు వచ్చిన తర్వాత స్పందించడం కాకుండా ముందస్తు పర్యవేక్షణతో నీటి వృథాను అరికట్టాలని కోరారు.

**తాగునీటి అవసరాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి.**

గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌ల పరిధిలో తాగునీటి సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉన్న నిధులు పరిమితంగా ఉన్నందున కర్నూలు, నంద్యాల జిల్లాలకు ప్రభుత్వం తక్షణ సహాయ నిధులు కేటాయించాలని జడ్పీ చైర్మన్ కోరారు. తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరుతూ సభ్యుల ఏకాభిప్రాయంతో జిల్లా పరిషత్‌లో తీర్మానం చేసినట్లు తెలిపారు.

**కరువు పరిస్థితులపై రైతులకు అండగా నిలవాలి**

వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు తగిన సహాయం అందించడంతో పాటు కర్నూలు, నంద్యాల జిల్లాలను కరువు జిల్లాలుగా ప్రకటించాలని జడ్పీటీసీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు సర్వసభ్య సమావేశంలో ప్రతిపాదించారు. పంట నష్టపోయిన రైతులకు సహాయం, ఉపాధి హామీ పనిదినాల పెంపు, అన్నదాత సుఖీభవ పథకం వర్తింపు, రైతులకు రుణాలు, పంటల బీమా సదుపాయం కల్పించడం తదితర అంశాలపై ప్రభుత్వానికి తీర్మానాలు పంపించాలని నిర్ణయించారు.

నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడం, శ్రీశైలం జలాశయంలో నీటి లభ్యత తక్కువగా ఉండటంతో ప్రస్తుత పరిస్థితుల్లో సాగు పంటలకు నీరు అందించే అవకాశం లేదన్నారు. అయితే, తాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ తెలుగు గంగ, ఎస్ఆర్బీసీ, కే.సీ. కెనాల్ ద్వారా నీటిని అందిస్తున్నట్లు సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా కలెక్టర్ వివరించారు. జిల్లాలో సాగవుతున్న పంటల విస్తీర్ణం తదితర వివరాలను ప్రతి నెలా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తున్నామని, ప్రతి రైతు పంటల బీమా చేసుకోవడంతో పాటు ప్రతి పంటను ఈ-క్రాప్‌లో నమోదు చేయించుకునేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు.

డోన్ వాటర్ గ్రిడ్ ద్వారా 138 గ్రామాలకు తాగునీరు అందించేలా ఏర్పాట్లు చేయగా, ప్రస్తుతం 90 గ్రామాలకు నీరు అందిస్తున్నామని, అక్టోబర్ చివరి నాటికి అన్ని గ్రామాలకు పూర్తి స్థాయిలో నీటిని అందించేలా చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. పగిడ్యాల, నందికొట్కూరు మండలాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

శ్రీశైలం జలాశయానికి సాధారణంగా ప్రతి సంవత్సరం సుమారు 600 టీఎంసీల వరకు నీరు చేరుతుండగా, ప్రస్తుత పరిస్థితుల్లో సుమారు 215 టీఎంసీల నీటి లభ్యత మాత్రమే ఉందని, అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకు ప్రాధాన్యమిస్తూ పొదుపుగా వినియోగిస్తున్నామని కలెక్టర్ వివరించారు.

# గణేష్ మండపంలో అగ్ని ప్రమాదం..

- ఘటనాస్థలిని పరిశీలించిన ఉమాపతి నాయుడు.
- నిర్వాహకులకు ధైర్యం చెప్పిన టీడీపీ సీనియర్ నాయకుడు.





ఆదోని (పల్లె వెలుగు): పట్టణంలోని తిరుమల నగర్‌లో గణేష్ మండపంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న ఆదోని నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే శ్రీ మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ ఉమాపతి నాయుడు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ఈ సందర్భంగా గణేష్ మండపాన్ని పరిశీలించిన ఉమాపతి నాయుడు.. మండప నిర్వాహకులను కలిసి ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే అగ్ని ప్రమాదం సంభవించినట్లు నిర్వాహకులు వివరించారు. అనంతరం మండపంలో జరిగిన నష్టాన్ని పరిశీలించిన ఆయన నిర్వాహకులకు ధైర్యం చెప్పారు. ఎలాంటి ఆందోళన చెందవద్దని, భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని పూజా కార్యక్రమాలను కొనసాగించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. అగ్ని ప్రమాదంలో గణేష్ మండపం దెబ్బతినడంతో అక్కడ కొత్త గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజా కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు నిర్వాహకులు ఉమాపతి నాయుడుకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గణేష్ మండప నిర్వాహకులు, స్థానికులు పాల్గొన్నారు.

# అహోబిలం చెంచుగూడెంలో ఉచిత వైద్య శిబిరం.

రుద్రవరం. పల్లె వెలుగు : రుద్రవరం అటవీ రేంజ్ పరిధిలోని అహోబిలం చెంచుగూడెంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ నంద్యాల టైగర్ ప్రాజెక్ట్ డిప్యూటీ డైరెక్టర్

డాక్టర్ చైతన్య కుమార్ రెడ్డి సబ్ డి ఎఫ్ ఓ బి. శ్రీనివాసులు రెడ్డి , రేంజ్ ఆఫీసర్ ముర్తుజావలి వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు ను అహోబిలం గ్రామం చెంచుగూడెం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్ ముర్తుజావలి మాట్లాడుతూ అహోబిలం గ్రామంలోని గిరిజన చెంచుల ఆరోగ్యం మరియు వారి శ్రేయస్సును పెంపొందించటం కోసం వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయటం జరిగిందనీ తెలిపారు. ఈ అవకాశాన్నీ చెంచు గూడెం ప్రజలు సద్వినియోగం చేసుకున్నారన్నారు. హైదరాబాద్ నుండి వచ్చిన అపెక్స్ హెల్త్ కేర్ డాక్టర్స్ జక్కుల సాయి కుమార్ బృందం గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి తగు మెడిసిన్స్ అందించి వారికి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు మాబూఖాన్ , జి శ్రీనివాసులు, జేమ్స్ పాల్, బీట్ ఆఫీసర్లు వి నాగ హుస్సేనయ్య , ఓ. నరసింహారెడ్డి, బి ఈ నగేష్ , అటవీ క్షేత్ర సిబ్బంది పాల్గొన్నారు.





# నంద్యాలలో అఖిలపక్ష ఐక్యవేదిక సమరభేరి.

**● ఆర్ ఏ ఆర్ ఎస్, నూనెపల్లె మార్కెట్ యార్డు స్థలాల పరిరక్షణకు పోరుబాట.**
**● మద్దిసుదర్శన్ నగర్‌లో ప్రజాభిప్రాయ సేకరణ.. ● సంతకాల సేకరణకు వెల్లువెత్తిన ప్రజానీకం.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. రైతు సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధే దేశ ఆహార భద్రతకు పునాది అని, వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే చర్యలను సహించేది లేదని అఖిలపక్ష ఐక్యవేదిక స్పష్టం చేసింది.

గురువారం నంద్యాల పట్టణంలోని మద్దిసుదర్శన్ నగర్‌లో అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు విస్తృతంగా పర్యటించారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రాముఖ్యతను, స్థానిక మార్కెట్ యార్డు భూముల పరిరక్షణ ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తూ ప్రజా మద్దతును కూడగట్టారు.

?ఈ సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన పోస్టల్ కార్డుల ద్వారా ప్రజల నుండి సంతకాల సేకరణ (ప్రజాభిప్రాయ సేకరణ) చేపట్టారు.

**ప్రజాభిప్రాయ పోస్టల్ కార్డులోని ప్రధాన అంశాలు:**

మార్కెట్ యార్డు భూముల కేటాయింపుపై నిరసన: రైతాంగానికి ఎంతగానో ఉపయోగపడే నూనెపల్లె మార్కెట్ యార్డుకు చెందిన 2 ఎకరాల విలువైన భూమిని ఒక రాజకీయ పార్టీ కార్యాలయానికి 33 సంవత్సరాల లీజుకు కేటాయించడం సరైనదేనా? అని ప్రజలను ప్రశ్నించగా, దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తమైంది.

**?ఆర్ ఏ ఆర్ ఎస్ ప్రాగణంలో తాత్కాలిక కలెక్టరేట్ కొనసాగింపుపై ఆగ్రహం:**






వ్యవసాయ పరిశోధనలు, రైతులకు ప్రత్యక్ష సేవలు అందించే ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఆవరణలో తాత్కాలిక కలెక్టరేట్‌ను ఇంకా కొనసాగించడం ఎంతవరకు సబుబు? అని ప్రజల అభిప్రాయాలను కోరారు.

**రైతాంగ హక్కుల కోసం పోరాటం ముమ్మరం:**

మద్దిసుదర్శన్ నగర్ పరిధిలోని స్థానికులు, రైతులు ఈ సంతకాల సేకరణకు పెద్ద ఎత్తున స్పందించి తమ మద్దతు తెలిపారు. భూముల కేటాయింపులు, పరిశోధనా స్థానాల ఆక్రమణలపై ఆందోళన వ్యక్తం చేస్తూ అఖిలపక్ష ఐక్యవేదిక పిలుపునకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. రైతుల ప్రయోజనాలను కాలరాస్తే రాబోయే రోజుల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి, అఖిలపక్ష ఐక్యవేదిక కన్వీనర్ ఏరువ రామచంద్రారెడ్డి, ఐక్యవేదిక నాయకులు, ప్రముఖ న్యాయవాది శంకరయ్య,జానయ్య చౌడప్ప, ప్రొఫెసర్ కైప శివరామిరెడ్డి, యర్రం శంకర్ రెడ్డి, మహేశ్వరరెడ్డి, నిట్టూరు సుధాకర్ రావు, క్రిష్టియన్ జే ఏ సి నాయకులు మోహన్ బాబు, రవికుమార్, ఏసురాజు, ప్రకాష్, ప్రశాంత్,యోబు, పీటర్, జాషువా, సురేష్, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# శాంతిరామ్ కళాశాలలో ఇన్నోవేట్ కమ్యూనికేట్ పై అవగాహన సదస్సు






నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 17. (పల్లె వెలుగు ):నంద్యాలలోని శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్), బ్రిటిష్ కౌన్సిల్ ఇంగ్లీష్‌స్కోర్ సహకారంతో "ఇన్నోవేట్ ఘ కమ్యూనికేట్: పవరింగ్ ఐడియాస్ త్రూ ఇంగ్లీష్" అనే పేరుతో ఒక ప్రత్యేక అవగాహన మరియు సంభాషణ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం విద్యార్థుల ఆంగ్ల భావప్రసారం, ప్రపంచ స్థాయి ప్రావీణ్యం, ఉపాధి మరియు వృత్తిపరమైన నైపుణ్యాలను బలోపేతం చేయడంపై దృష్టి సారించింది. ఈ కార్యక్రమంలో యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన బ్రిటిష్ కౌన్సిల్ ఇంగ్లీష్‌స్కోర్, స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్స్ అండ్ బిజినెస్ డెవలప్‌మెంట్ విభాగాధిపతి బార్టోజ్ ప్రోకోప్ మరియు న్యూఢిల్లీకి చెందిన ప్రోగ్రామ్ స్ట్రాటజిస్ట్ హేమ కుమార్ గోవిందరాజ్ వనరుల వ్యక్తులుగా పాల్గొన్నారు. వారు ఆంగ్ల ప్రావీణ్యత మదింపు, వృత్తిపరమైన వాతావరణంలో భావప్రసార నైపుణ్యాల ప్రాముఖ్యత మరియు ఇంగ్లీష్‌స్కోర్ ద్వారా లభించే అవకాశాలపై విలువైన అంతర్దృష్టులను అందించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వి. సుబ్రమణ్యం, ఈ భాగస్వామ్యం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రపంచ మరియు పోటీ వాతావరణంలో విద్యార్థులు విజయం సాధించడానికి సాంకేతిక సామర్థ్యంతో పాటు బలమైన భావప్రసార నైపుణ్యాలు కూడా అవసరమని నొక్కి చెప్పారు. ఆయన ఈ చొరవను అభినందించి, విద్యార్థుల ప్రయోజనం కోసం ఈ సహకారాన్ని విస్తరించడానికి తన మద్దతును తెలిపారు. డీన్ స్టూడెంట్ అఫైర్స్, లావణ్య పరుచూరి సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, విద్యార్థుల అభివృద్ధిలో భాషా ప్రావీణ్యం, నూతన ఆవిష్కరణలు మరియు ఉపాధి అవకాశాలను ఏకీకృతం చేయడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ సహకారం ద్వారా విద్యార్థులకు ఆంగ్ల సంభాషణలో ప్రపంచ ప్రమాణాలపై మరింత అవగాహన లభిస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. బ్రిటిష్ కౌన్సిల్ ఇంగ్లీష్‌స్కోర్‌తో భాగస్వామ్యాన్ని నెలకొల్పినందుకు ఆంగ్ల విభాగానికి యాజమాన్యం అభినందనలు తెలిపింది. విద్యార్థులపై దృష్టి సారించిన కార్యక్రమాలు, మూల్యాంకనాలు, శిక్షణ మరియు ఇతర విద్యా సంబంధిత కార్యక్రమాల ద్వారా సహకారానికి మరింత అవకాశం కల్పించడంలో తమ ఆసక్తిని వ్యక్తం చేసింది. ఆంగ్ల విభాగం హెచ్‌ఓడి, ఎ. జి. వెంకటేశ్వర్లు, ఆంగ్ల విభాగ అధ్యాపక బృందంతో కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి సమన్వయం చేసి, మద్దతు అందించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు నిపుణులతో సంభాషించడానికి మరియు విద్యా, వృత్తి జీవితంలో సమర్థవంతమైన ఆంగ్ల సంభాషణ యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి ఒక గొప్ప అవకాశాన్ని కల్పించింది. బ్రిటిష్ కౌన్సిల్ ఇంగ్లీష్‌స్కోర్ ప్రతినిధులు, యాజమాన్యం, ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు విద్యార్థులు చురుకుగా పాల్గొని, మద్దతు ఇచ్చినందుకు అభినందనలతో ఈ కార్యక్రమం ముగిసింది.

# జర్నలిస్టుల పై దౌర్జన్యాలు, అక్రమ కేసులు అరికట్టాలి

**☛పత్తికొండ అర్బన్ సీఐ జయన్న పై చర్యలు తీసుకోవాలి**
**☛ఐ న్యూస్ రిపోర్టర్స్ పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి**
**☛ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ధర్నా, డీఆర్ఓ కు వినతి**



కర్నూలు, సెప్టెంబర్ 17. పల్లె వెలుగు: జర్నలిస్టుల పై రోజు రోజు కు దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు పెరిగిపోతున్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి అరికట్టాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) జాతీయ కార్యవర్గ సభ్యులు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఈ. ఎన్.రాజు, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కే నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర సమితి సభ్యులు భాష్యం మధు సుధన్, జిల్లా కోశాధికారి అంజి, జిల్లా సహాయ కార్యదర్శి శివ రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు దస్తగిరి కోరారు. పత్తికొండ విశాలాంధ్ర రిపోర్టర్ నాగరాజు ను దుర్భాషలాడిన జయన్న పై చర్యలు తీసుకోవాలని, ఐ న్యూస్ రిపోర్టర్స్ పై అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరుతూ గురువారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ ధర్నా కు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్ మునెప్ప, లెనిన్ బాబు, నగర కార్యదర్శి రామకృష్ణ రెడ్డి, డీహెచ్పీఎస్ జిల్లా కార్యదర్శి మహేష్, ఏ ఐ వై ఎఫ్ నగర కార్యదర్శి బీసన్న, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి బీ రంగస్వామి, ఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రవి కుమార్ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత వారం రోజుల క్రితం పత్తికొండ మండలం పందికోన గ్రామంలో రెండు వర్గాలు ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడమే కాకుండా పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారన్నారు. పోలీసులు ఇరు వర్గాలను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారన్నారు. ఈ విషయం తెలుసుకున్న విశాలాంధ్ర రిపోర్టర్ నాగరాజు వార్తా కవరేజ్ కోసం పత్తికొండ అర్బన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారన్నారు. ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకునేందుకు స్టేషన్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించిన సమయంలో అక్కడ ఉన్న అర్బన్ సీఐ జయన్న ఆయనను బయటకు వెళ్లాలని సూచించారని, తాను జర్నలిస్టునని నాగరాజు చెప్పినప్పటికీ వినకుండా నానా దుర్భాషలాడడమే కాకుండా మెడపట్టి నెట్టివేయడం బాధాకరం అన్నారు. వార్తా సేకరణ కోసం పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన జర్నలిస్టుతో ఒక పోలీస్ అధికారి ఈ విధంగా ప్రవర్తించడం ఆందోళన కలిగించే విషయమన్నారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపించి సీఐ జయన్న పై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఇటీవల మంత్రి ఫరూక్ కుమారుల మీద వార్తలు ఇచ్చిన ఐ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ బసవరాజు, రిపోర్టర్స్ సురేష్, నాగ చంద్రుడు పై కేసులు బనాయించి రిమాండ్ కు పంపడం జరిగింది. వాస్తవానికి వార్తల్లో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఖండన ఇచ్చుకోవచ్చు. లేదా పరువుకు నష్టం కలిగింది అని భావిస్తే పరువు నష్టం దావా కూడా వేయవచ్చు. కానీ అవేవీ పాటించకుండా అధికారం ఉపయోగించి రిపోర్టర్స్ పై కేసులు పెట్టి రిమాండ్ కు పంపడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి, పత్రికా స్వేచ్ఛ కు విఘాతం కలిగే అంశం. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఐ న్యూస్ రిపోర్టర్స్ పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరారు.

అనంతరం డీఆర్ఓ వెంకట నారాయణమ్మ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు,

సీనియర్ జర్నలిస్టు లు సత్యనారాయణ గుప్తా, ఆర్టీవీ హుస్సేన్, ఖలీల్, నగర అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్ నాగేశ్వర రావు, మల్లికార్జున, శ్రీనాథ్ రెడ్డి, ఇస్మాయిల్, సుధాకర్, హుస్సేన్, రఘు, శేఖర్, గంగాధర్, రమేష్ రెడ్డి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ కార్యకర్త మృతి

**నివాళులు అర్పిస్తున్న గంగుల ప్రభాకర్ రెడ్డి**



దొర్నిపాడు సెప్టెంబర్ 17 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోని చాకరాజువేముల గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ కార్యకర్త మైనుద్దీన్(70) గుండెపోటుతో గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కర్నూలు పార్లమెంట్ పరిశీలకుడు గంగుల ప్రభాకర్రెడ్డి ప్రగాఢ సంతాపం తెలిపి నివాళులు అర్పించారు. పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఏడాది క్రితం కొడుకు రోడ్డుప్రమాదంలో మృతి చెందిన విషయం మరువక ముందే ఇప్పుడ మైనుద్దీన్ మృతి బాధకరం అన్నారు. ఈయన వెంట వైఎస్సార్సీపీ మండల కన్వినర్ సొసైటీ మాజీ అధ్యక్షుడు భూమా చెంచిరెడ్డి. బత్తుల నాగేశ్వర రావుయాదవ్ శ్రీనివాసరెడ్డి, బాషా. పుల్లారెడ్డి, తదితరుల పాల్గొన్నారు.

## రుద్రవరం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించండి.

**-ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్**

రుద్రవరం. పల్లె వెలుగు : ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడినందువల్ల






రుద్రవరం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి సహాయక చర్యలు చేపట్టాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రుద్రవరం తాసిల్దారు లేనందువల్ల డి.టి. హుస్సేన్ కి మండల వ్యవసాయ అసిస్టెంట్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి . రామచంద్రుడు జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసరెడ్డి, రుద్రవరం మండల అధ్యక్షుడు టి. గుర్రెడ్డి, మండల నాయకులు గుర్రం శంకరయ్య, మద్దిలేటి, గంగయ్య రైతులతో కలిసి వినతిపత్రం అందజేశామన్నారు. అనంతరం రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ మండలంలో సాధారణ వర్షపాతం కన్నా తక్కువ వర్షపాతం నమోదయింది, ఖరీఫ్ లో సాగవలసిన విస్తీర్ణం కంటే తక్కువగా సాగు అయినది. రైతులు సాగుచేసిన పంటల్లో మొక్కజొన్న, మినుము లాంటి పంటలు ఏమాత్రం దిగుబడి రాకుండానే ఎండిపోయాయి. బోర్ల కింద సాగు చేసినటువంటి కొద్దిపాటి, వరి మరియు మిరప పంటలు చూడడానికి పచ్చగా ఉన్నదిగుబడి వచ్చే పరిస్థితి కనపడటం లేదు. భూగర్భ జలాలు తగ్గడం వల్ల బోర్ల లో నీళ్లు తగ్గిపోవడం వల్ల పంటలు పండుతాయో లేదో నన్న అనుమానంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. కౌలు రైతులు పెట్టుబడి తో పాటు ముందస్తు కౌలు చెల్లించి తీవ్రంగా నష్టపోయారు. అత్యధికంగా భూమి సాగు కాకపోవడం వల్ల కూలీలకు పని దొరకకుండా పోయినది. అందువల్ల ప్రభుత్వం వెంటనే స్పందించి రుద్రవరం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, సహాయక చర్యలు చేపట్టాలని, రైతులు , కౌలు రైతుల అప్పులను రద్దు చేయాలని, రైతులందరికి ఉచిత పంటల బీమా అమలు చేసి పరిహారం చెల్లించాలని, గ్రామాల్లోని కూలీలందరికి ఉపాధి పనులు కల్పించి రైతులను, కూలీలను ఆదుకోవాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు.

## ప్రతి చెరువుకు కుంటకు నీరు చేర్చడమే మా లక్ష్యం. టిజిపి చైర్మన్ సంజీవ కుమార్ రెడ్డి. ఈ ఈ మురళీకృష్ణ.

రుద్రవరం. పల్లె వెలుగు : రుద్రవరం మండలంలో ఉన్నటువంటి ప్రతి చెరువుకు ప్రతి కుంటకు నీరు చేర్చడమే తమ లక్ష్యం అని టిజిపి చైర్మన్, ఆళ్లగడ్డ తెలుగు గంగ ప్రాజెక్టు ఈ ఈ మురళి కృష్ణ లు అన్నారు. గురువారం వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింది భాగాన 15వ తూము నుంచి 22వ తూము వరకు తెలుగు గంగలో పారుతున్న నీటి మట్టాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు రుద్రవరం మండల పరిధిలోని ప్రతి చెరువుకు, ప్రతి కుంటకు నీరు నింపి అటు మూగజీవాలకు ఇటు రైతులకు త్రాగునీరు ఇబ్బంది లేకుండా చూడడమే లక్ష్యంగా తాము పని చేస్తున్నామని వారు తెలిపారు. అలాగే తెలుగు గంగ కాలువ వెంట తిరుగుతూ త్రాగునీరు ఎక్కడ వృధా కాకుండా చూసామన్నారు. ప్రతి ఒక్కరూ తమకు సహకరించి నీటిని వృధా కాకుండా చెరువులలో కుంటలలో పొదుపుగా నిలువ చేసుకోవాలన్నారు. వీరి వెంట టిజిపి ఏ ఈ శిరీష, టిజిపి సిబ్బంది,ఆయా గ్రామాల రైతులు ఉన్నారు.



# మంత్రి టీజీ భరత్ సమక్షంలో టీడీపీలోకి

# వైకాపా మాజీ కార్పొరేటర్ పల్లవి

-కర్నూలు అభివృద్ధిని చూసే పార్టీలో చేరాం: పల్లవి

-కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన మంత్రి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి



ఎదురుదెబ్బ తగిలింది. నగరంలోని 18వ వార్డు మాజీ కార్పొరేటర్ పల్లవి తన ప్రధాన అనుచరులతో కలిసి గురువారం వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ (ఇూా××జ) కార్యాలయంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖల మంత్రి టీజీ భరత్ సమక్షంలో ఆమె పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ వారికి పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అభివృద్ధిని చూసే చేరికలు: మాజీ కార్పొరేటర్ పల్లవి

ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ పల్లవి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతోందని కొనియాడారు. కర్నూలు నగర సమగ్ర అభివృద్ధికి మంత్రి టీజీ భరత్ చేస్తున్న కృషి, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తాము టీడీపీలో చేరినట్లు స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో కర్నూలులో పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతుగా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. పెద్ద ఎత్తున చేరికలు మాజీ కార్పొరేటర్ పల్లవితో పాటు ప్రేమకాంత్, మురళీ మోహన్, విజయ్ కుమార్, ప్రతాప్, బాబీ, మహాలక్ష్మి తదితరులు టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది గణేష్ సింగ్, బీజేపీ నాయకులు రాఘవేంద్ర, అవేజ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# మోడీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి

మహానంది, పల్లె వెలుగు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి



పథంలో ముందుకు సాగుతుందని, ఆయన జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని బిజెపి పార్టీ రాష్ట్ర మోర్చా సీడ్స్ సెల్ కన్వీనర్ పడకండ్ల నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం మహానందిలో ప్రధాని మోడీ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆశీర్వదిపాలు వెలిగించి, కేక్ కట్ చేసి కూటమినేతలు ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనే నినాదంతో దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారు. వికాసిత్ భారత్ 2047 లక్ష్యంగా మోడీ అందిస్తున్న మార్గదర్శకత్వం అద్భుతం అన్నారు. ప్రజల కోసం నిరంతరం కృషి చేసే ప్రధాని దొరకడం మన అదృష్టం అన్నారు. సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి విజయవంతం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మహానంది దేవస్థానం చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి, గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు రాంబాబు, కూటమి నాయకులు పడకండ్ల బ్రహ్మయ్య,ఎమ్.మహేశ్వరయ్య, గంగిశెట్టి మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## మోదీ జన్మదినం సందర్భంగా నందిపల్లిలో వైద్య శిబిరం

బద్వేల్, సెంబర్ 17( పల్లె వెలుగు ) భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ జన్మదినాన్ని




పురస్కరించుకుని 'సేవా కల్ప అభియాన్' కార్యక్రమంలో భాగంగా బద్వేల్ మండలం, తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నందిపల్లి గ్రామంలో బుధవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ జి. రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో గర్భిణులు, చిన్న పిల్లలు, బీపీ మరియు షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

?ఈ సందర్భంగా డాక్టర్ జి. రాజేష్ కుమార్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సమతుల్య ఆహారం తీసుకోవడం, రోజూ శారీరక వ్యాయామం చేయడం ద్వారా అనేక రోగాలను నివారించవచ్చని తెలిపారు. పొగాకు, మద్యపానానికి దూరంగా ఉండాలని ఆరోగ్య సూచనలు చేశారు. **ప్రపంచ రోగుల భద్రతా దినోత్సవ ప్రతిజ్ఞ:** అనంతరం 'ప్రపంచ రోగుల భద్రతా దినోత్సవం' పురస్కరించుకుని ఆరోగ్య సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ... రోగుల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, బాధితులకు సరైన సమయంలో సరైన వైద్య సేవలు అందించేలా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ( సి హెచ్ ఓ ) చంద్రావతి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ( డి హెచ్ ఈ ఓ ) బి. వెంగయ్య, హెల్త్ సూపర్వైజర్ సులోచన, హెల్త్ అసిస్టెంట్ వి. జనార్దన్ రావు, ఆరోగ్య కార్యకర్త రాములమ్మ, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, 104 వాహన సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కరువు మండలాల పర్యటనను జయప్రదం చేయండి.

**రెండు రోజుల కరువు పర్యటన షెడ్యూల్ విడుదల.**



పల్లె వెలుగు నంద్యాల రూరల్. సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు నాయకత్వంలో నిర్వహించనున్న రెండు రోజుల కరువు మండలాల పర్యటనను రైతులు, ప్రజలు విశేషంగా పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి. సోమన్న పిలుపునిచ్చారు.

?నంద్యాల పట్టణంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావం వల్ల జిల్లా వ్యాప్తంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడి రైతాంగం కోలుకోలేని విధంగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్ ముగిసినందున వెంటనే నంద్యాల జిల్లాలోని కరువు మండలాలను అధికారికంగా ప్రకటించి, దేశానికి అన్నం పెట్టే రైతన్నలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

?ప్రస్తుత తీవ్ర వర్షాభావ పరిస్థితులను జాతీయ విపత్తుగా పరిగణించి, నంద్యాల జిల్లాకు ప్రత్యేక కరువు సహాయ ప్యాకేజీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేంద్రం వెంటనే తన ప్రతినిధి బృందాన్ని జిల్లాకు పంపి కరువు తీవ్రతను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, పంటలు సాగు చేసి నష్టపోయిన రైతులు, కౌలు రైతులందరికీ ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా పరిహారం అందించాలన్నారు. అదేవిధంగా వర్షాభావం కారణంగా పంటలు సాగు చేయలేకపోయిన రైతులకు జీవనోపాధి నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

?ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో జరగనున్న రెండు రోజుల క్షేత్రస్థాయి పర్యటన షెడ్యూల్‌ను వారు విడుదల చేశారు.

?మొదటి రోజు పర్యటన షెడ్యూల్:

?మొదటి రోజు పర్యటన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు నాయకత్వంలో సాగుతుంది. ఇందులో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి. ఎస్ బాబా ఫక్రుద్దీన్.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురాంమూర్తి, రమేష్ బాబు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ. సుబ్బారెడ్డి, జి. సోమన్న, జిల్లా సమితి సభ్యులు ప్రతాప్, మండల కార్యదర్శులు శ్రీనివాసులు, మజీద్ భాషా, వెంకట శివుడు పాల్గొంటారు.

?ఉదయం 10:00 గంటలకు: గడివేముల
?ఉదయం 11:00 గంటలకు: మిడుతూరు
?మధ్యాహ్నం 12:00 గంటలకు: నందికొట్కూరు
?మధ్యాహ్నం 01:00 గంటకు: పగిద్యాల
?మధ్యాహ్నం 03:00 గంటలకు: జూపాడు బంగ్లా
?సాయంత్రం 04:00 గంటలకు: పాములపాడు
?సాయంత్రం 06:00 గంటలకు: కొత్తపల్లి
?సాయంత్రం 07:00 గంటలకు: వెలుగోడు
(ఆ రోజు రాత్రి నంద్యాలలో బస ఉంటుంది.)

?రెండవ రోజు పర్యటన షెడ్యూల్:

?రెండవ రోజు పర్యటన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు నాయకత్వంలో కొనసాగుతుంది. ఇందులో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకయ్య, భాస్కర్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె. రాధాకృష్ణ, ఎస్. బాబా ఫక్రుద్దీన్,. సంజీవులు.ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ. సుబ్బారెడ్డి, జి. సోమన్న, మండల కార్యదర్శులు సూర్యనారాయణ, నాగ ఆంజనేయులు, అబ్రహం, శివయ్య, సామేలు, జిలాని భాష, నరసింహులు పాల్గొంటారు.

?ఉదయం 08:00 గంటలకు: మహానంది
?ఉదయం 09:00 గంటలకు: గోస్పాడు
?ఉదయం 09:30 గంటలకు: సిరివెళ్ల
?ఉదయం 10:30 గంటలకు: రుద్రవరం
?ఉదయం 11:00 గంటలకు: ఆళ్లగడ్డ
?మధ్యాహ్నం 12:00 గంటలకు: దొర్నిపాడు
?మధ్యాహ్నం 01:00 గంటకు: ఉయ్యాలవాడ
?మధ్యాహ్నం 02:00 గంటలకు: సంజామల
?మధ్యాహ్నం 03:00 గంటలకు: కొలిమిగుండ్ల
?సాయంత్రం 04:00 గంటలకు: అవుకు
?సాయంత్రం 05:00 గంటలకు: బనగానపల్లె

?ముగింపు:

కరువు కోరల్లో చిక్కుకుని ఆవేదన చెందుతున్న జిల్లా రైతాంగానికి అండగా నిలిచేందుకు సిపిఐ జిల్లా సమితి చేపట్టిన ఈ కరువు మండలాల పర్యటనను జిల్లాలోని ప్రతి ఒక్క రైతు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరై దిగ్విజయం చేయాలని, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటంలో కలిసిరావాలని నాయకులు పిలుపునిచ్చారు.

# భారీ పోలీసు బందోబస్తు మధ్య

**- వెలుగోడు లో వినాయక నిమజ్జనం -పరిస్థితిని సమీక్షించిన జిల్లా ఎస్పీ**





బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 17: వెలుగోడు లో భారీ పోలీసు బందోబస్తు మధ్య గురువారం వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. 200 మంది పోలీసులు, ముగ్గురు సర్కిల్ ఇన్స్పెక్టర్లు, 5 మంది ఎస్ఐలు వెలుగోడు లో వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రత్యేక బందోబస్తు చర్యలు చేపట్టారు. ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ గురువారం ఉదయమే వెలుగోడు పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. ఉదయం నుండి పోలీసులతో సమీక్ష నిర్వహించారు.



వినాయక విగ్రహాలు ప్రతిష్టించిన చోట పోలీసులు నిత్యం నిఘా వేసి ఆ ప్రాంతాలలో తిష్ట వేసి పరిస్థితిని సమీక్షించారు. మూడు రోజుల క్రితమే నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్, వెలుగోడు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. నిమజ్జన ఘాట్లను , విగ్రహాల ఊరేగింపు మార్గాలను జిల్లా ఎస్పీ ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిమజ్జనం సందర్భంగా భక్తులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు అసౌకర్యాలు కలగకుండా చేపట్టాల్సిన భద్రత చర్యలపై పోలీసు యంత్రాంగంతో సమీక్ష నిర్వహించారు. ఘాట్ ల వద్ద బందోబస్తు వాహనాల పార్కింగ్ ప్రతి నిర్వహణ తదితర అంశాలను స్వయంగా పరిశీలించి పోలీసు సిబ్బందికి సూచనలు ఇచ్చారు. నిమజ్జనం నిర్వహించే సమయంలో ఘాట్ల వద్ద పోలీసులు ప్రత్యేక నిఘా వేయాలని ఆదేశించారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలని, నిమజ్జన కార్యక్రమాలపై కంట్రోల్ రూమ్ ద్వారా అనుక్షణం నిఘా ఉంచాలని ఎస్పి సూచించారు. పోలీసులు సూచించిన మేరకు నిబంధనలను పాటించి వినాయక నిమజ్జనం కార్యక్రమాలను ప్రజాశాంతికి కలగకుండా శాంతియుతంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. జిల్లా ఎస్పీ సూచనలు ఆదేశాల మేరకు ఆత్మకూర్ డిఎస్పి రామాంజి నాయక్ వెలుగోడు లో నిమజ్జనం కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక నిఘా ఉంచారు. విగ్రహాలు నెలకొల్పిన ప్రతిచోట డీఎస్పీ సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. వెలుగోడు లో మొత్తం 43 వినాయక విగ్రహాలను నెలకొల్పారు. మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతం నుండి గండిపేట నుండి నిమజ్జన కార్యక్రమం ప్రారంభమైంది. గండిపేట సిపి నగర్ ద్వారకా నగర్ ప్రాంతాల విగ్రహాలు సాయంత్రం నాలుగు గంటలకు పొట్టి శ్రీరాములు సెంటర్ కు చేరుకున్నాయి. జమ్మి నగర్, చెరువు పేట గుర్రంపేట,చాకలిపేట, రాజా వీధి, కాపు పేట తదితర ప్రాంతాలకు చెందిన విగ్రహాలు కూడా ఆ సమయంలో అక్కడికి డప్పుల సందళ్ల మధ్య చేరుకున్నాయి. నిమజ్జన కార్యక్రమంలో డిజె లకు ఎలాంటి అనుమతులు లేవన్న పోలీసుల





హెచ్చరికలతో నిర్వాహకులు డీజేల ఏర్పాటుకు స్వస్తి చెప్పారు. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా భక్తులు నిర్వహించిన కోలాటం కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ఆత్మకూరు ఆర్డిఓ వెంకట శివ వెలుగోడుకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.

**వెలుగోడు లో జిల్లా ఎస్పీ**

నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ గురువారం సాయంత్రం 6 గంటలకు వెలుగోడు కు చేరుకున్నారు. నిమజ్జన కార్యక్రమాన్ని ఎస్పీ స్వయంగా పరిశీలించారు. వినాయక విగ్రహాలు ఊరేగింపుగా బయలుదేరి వెళ్లి గాలేరు వాగు మీదుగా రిజర్వాయర్ వద్దనున్న మద్రాస్ కాలువలో విగ్రహాలను నిమజ్జనం చేశారు. నిమజ్జనం సందర్భంగా పోలీసులు సంయమనం పాటించి ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేందుకు శ్రమించాల్సి వచ్చింది.

# విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనం

## పంచవృత్తుల అభ్యున్నతికి నిరంతరం కృషి: కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ
## సృష్టికి మూలపురుషుడు దేవశిల్పి విశ్వకర్మ భగవానుడు







పల్లె వెలుగు కర్నూలు బ్యూరో సకల సృష్టికి మూలపురుషుడు, దేవతల దైవిక వాస్తుశిల్పి విరాట్ విశ్వకర్మ భగవానుడి రాష్ట్ర స్థాయి జయంతి మహోత్సవం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురువారం అత్యంత వైభవంగా జరిగింది. ఏపీ విశ్వబ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో తొలుత విశ్వకర్మ ప్రతిమకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ: యుగయుగాలుగా దేవతల కోసం అద్భుత నగరాలు, భవనాలు, దివ్య రథాలు, ఆయుధాలను నిర్మించిన ఘనత విశ్వకర్మ భగవానుడిదని కొనియాడారు. కమ్మరి, కంచరి, వడ్రంగి, శిల్పి, స్వర్ణకారులైన పంచవృత్తుల చేతివృత్తిదారుల నైపుణ్యానికి, సృజనాత్మకతకు ఆయన నిలువెత్తు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రాచీన చేతివృత్తుల వారే కాకుండా, ఆధునిక కాలంలో ఇంజనీర్లు, వాస్తుశిల్పులు కూడా విశ్వకర్మను తమ ఆరాధ్య దైవంగా భావించి పూజించడం ఆయన ప్రాశస్త్యానికి నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వంలో పంచవృత్తుల సంక్షేమానికి, విశ్వబ్రాహ్మణుల సమగ్ర అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ మహోత్సవంలో ముఖ్య అతిథిగా విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి బీసీ వెల్ఫేర్ విభాగపు ఐఏఎస్ అధికారులు, అధికారులు, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు, సంఘాల ప్రతినిధులు, చేతివృత్తిదారులు, మహిళలు రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేశారు.

# స్వచ్ఛత హీ సేవలో అందరూ భాగస్వామ్యం కావాలి

## -కర్నూలు జిల్లా కలెక్టర్, నగరపాలక ప్రత్యేక అధికారిణి డాక్టర్ ఏ.సిరి, ఐఏఎస్



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : స్వచ్ఛత హీ సేవలో జిల్లా ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్, నగరపాలక ప్రత్యేక అధికారిణి డాక్టర్ ఏ.సిరి ఐఏఎస్ పిలుపునిచ్చారు. గురువారం ఆమె క్యాంపు కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి స్వచ్ఛత హీ సేవ--2026 కార్యక్రమాన్ని దీపాలతో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్వచ్ఛత హీ సేవ--2026 కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా ప్రతి ఇంటి నుంచి స్వచ్ఛత ఉద్యమాన్ని ప్రారంభించామని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా పౌరులు తమ ఇళ్లను శుభ్రం చేసుకుని, ఒక దీపాన్ని వెలిగించి స్వచ్ఛమైన జీవన విధానాన్ని పాటిస్తామని సంకల్పం చేయాలని సూచించారు. ఇంటిని శుభ్రంగా ఉంచడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, చెత్తను బాధ్యతగా నిర్వహించడం, స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం ద్వారా స్వచ్ఛతను ప్రతి ఒక్కరి నిత్య జీవన విధానంగా మార్చుకోవాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛత కార్యక్రమాలు మరింత విజయవంతం అవుతాయని, ప్రతి ఇంటి నుంచి ప్రారంభమయ్యే స్వచ్ఛత సంకల్పం పరిశుభ్రమైన నగరం, పరిశుభ్రమైన రాష్ట్రం, పరిశుభ్రమైన దేశ నిర్మాణానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో వెంకట నారాయణమ్మ, ఆర్డీవో సందీప్, ఎంహెచ్ఓ డాక్టర్ ఎం.రఘు, తదితరులు పాల్గొన్నారు.

# వెలుగోడు పట్టణంలో వినాయక నిమజ్జన
## కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్,
### మోటార్ సైకిల్ పై పలు వీధులలో సంచరిస్తూ అధికారులకు దిశా నిర్దేశం....



బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 17:వెలుగోడు పట్టణ కేంద్రంలో నిర్వహించిన వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశాంతమైన వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా జరిగేలా నంద్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్, స్వయంగా వెలుగోడు పట్టణానికి చేరుకుని బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పట్టణంలోని ప్రధాన వీధులు, నిమజ్జన మార్గాల్లో మోటార్ సైకిల్‌పై స్వయంగా పర్యటిస్తూ పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

నిమజ్జన కార్యక్రమానికి హాజరయ్యే భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, రద్దీ ప్రాంతాల్లో భద్రత, నిమజ్జన శోభాయాత్ర సజావుగా కొనసాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు జిల్లా ఎస్పీ దిశానిర్దేశం చేశారు. ప్రజలు శాంతియుతంగా, సోదరభావంతో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని, పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ సూచించారు. నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. గురువారం సాయంత్రం 6 గంటల నుండి 8:30 గంటల పాటు జిల్లా ఎస్పీ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ భద్రతా ఏర్పాట్లను పరిశీలించడం ద్వారా పోలీసు సిబ్బందిలో మరింత సమన్వయం, అప్రమత్తత పెరిగింది. వెలుగోడు పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా పోలీసు శాఖ పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టింది.

# పాణ్యం నియోజకవర్గంలో ఘనంగా 'ఆశీర్వాద దీపం'

పల్లె వెలుగు, కర్నూలు బ్యూరో: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని చేపట్టిన '25 సంవత్సరాల సేవా సంకల్ప అభియాన్'లో భాగంగా పాణ్యం నియోజకవర్గంలో "ఆశీర్వాద దీపం" కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ ఆదేశానుసారం ఈ వేడుకను ఏర్పాటు చేశారు. కల్లూరు అర్బన్-2 మండల అధ్యక్షులు ఉలిందకొండ రవి అధ్యక్షతన, మండల ఇన్‌ఛార్జ్ హవిలాన్ బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రధాని నరేంద్ర మోదీ సుదీర్ఘమైన 25 సంవత్సరాల ప్రజాసేవా ప్రస్థానాన్ని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. దేశ ప్రగతి, పేదల సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ఆయన అభివృద్ధి సంకల్పం మరింత ముందుకు సాగాలని, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ దీపాలు వెలిగించి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా నంద్యాల జిల్లా ఇన్‌ఛార్జ్ శ్రీరాములు యాదవ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వావిలాల మహేష్, సీనియర్ నాయకులు నటేష్, మండల కార్యదర్శి శివలింగం, రమేష్ నాయక్, కర్నూలు అర్బన్ మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ యాదవ్, నాయకులు రఫీ, సన్నీలతో పాటు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వైఎస్సార్‌సీపీ పట్టణ స్థాయి సమావేశం



ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 17 ఎమ్మిగనూరు పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీ పట్టణ స్థాయి సమావేశం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. వైఎస్సార్‌సీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు బనవాసి బసి రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పట్టణంలోని ప్రతి వార్డులో పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించడం, నాయకులు--కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంచుకోవడం, ఎన్నికల సన్నద్ధతపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎర్రకోట రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మిగనూరు నియోజకవర్గ రాజకీయ చరిత్రలో తన తాత, మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి సేవలు చిరస్మరణీయమని అన్నారు. పదవులు, గుర్తింపులు కల్పించడంతో పాటు అందరినీ కలుపుకుని ముందుకు నడిపించిన నాయకుడిగా చెన్నకేశవరెడ్డి ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. ఎమ్మిగనూరు పట్టణంలో శాంతిభద్రతలకు ప్రాధాన్యతనిస్తూ వ్యాపారులకు భద్రత కల్పించడం, వ్యాపార వాతావరణాన్ని మెరుగుపరచడం, పట్టణ అభివృద్ధికి కృషి చేయడం వంటి అంశాల్లో చెన్నకేశవరెడ్డి పాత్ర కీలకమని రాజీవ్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల భద్రత, వ్యాపారుల సంక్షేమం, పట్టణ అభివృద్ధిపై ఆయన చూపిన చొరవను నేటి తరం నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. 34 వార్డుల నుంచి 44 వార్డులకు విస్తరించిన ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో ప్రతి వార్డుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి అని రాజీవ్ రెడ్డి పార్టీ శ్రేణులకు సూచించారు. కొత్తగా ఏర్పడిన వార్డులతో పాటు ప్రతి వార్డులో పార్టీ పరిస్థితిని పూర్తిస్థాయిలో అంచనా వేసి, స్థానిక నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ప్రజల మధ్య నిరంతరం ఉండాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైఎస్సార్‌సీపీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి. ప్రతి వార్డులో పార్టీ అభ్యర్థితో కలిసి నేను స్వయంగా ప్రచారంలో పాల్గొంటాను. ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుని, గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అందించిన సంక్షేమం, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి" అని రాజీవ్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలు తీరును కూడా ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. తల్లికి వందనం, నేతన్న నేస్తం, పెన్షన్లు తదితర హామీలు, పథకాల అమలుపై ప్రజలకు వాస్తవ పరిస్థితులను తెలియజేయాలని అన్నారు. అదే సమయంలో నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్ తదితర ధరల పెరుగుదలతో ప్రజలపై పడుతున్న ఆర్థిక భారాన్ని కూడా ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఎమ్మిగనూరు పట్టణంలో గతంలో ప్రారంభమైన పనులకు రంగులు మార్చడం, పేర్లు మార్చడం మాత్రమే అభివృద్ధి కాదని రాజీవ్ రెడ్డి విమర్శించారు. శంకుస్థాపనలు, ఆర్భాటాలకే పరిమితం కాకుండా ప్రారంభించిన పనులను పూర్తిచేసి ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని అన్నారు. పట్టణంలో అసంపూర్తిగా ఉన్న పనులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రతి వార్డులో గుర్తించి వాటిపై ప్రజల తరఫున పోరాడాలని వైస్సార్సీపీ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐక్యతే పార్టీ శ్రేణుల బలం అని రాజీవ్ రెడ్డి అన్నారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి గడపకు చేరుకోవాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రతి వార్డులో వైఎస్సార్‌సీపీ జెండా బలంగా ఎగరాలి ప్రతి కార్యకర్త ప్రజల మధ్య ఉండాలి.. ప్రజా సమస్యలపై పోరాటమే పార్టీ ప్రధాన లక్ష్యం అని రాజీవ్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మిగనూరు పట్టణ మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, వార్డు ఇన్చార్జిలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమం...



ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 17 రాష్ట్ర పార్టీ సూచనల మేరకు మరియు కర్నూలు జిల్లా ఇన్చార్జి సంధి రెడ్డి శ్రీనివాసులు మేరకు మరియు కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమతోట రామకృష్ణ సూచనల మేరకు మరియు కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్ ఆధ్వర్యంలో ఈరోజు ఎమ్మిగనూరు నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కార్యాలయంలో ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని వికలాంగులకు 20 సైకిల్ రిక్షాలను వారి సౌజన్యంతో పంపిణీ చేయడం జరిగింది. సేవే లక్ష్యం సమాజమే కుటుంబం అర్హులైన వారికి అండగా నిలుస్తూ, వారి స్వావలంబనకు తోడ్పడేలా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గురురాజ్ దేశాయ్ మాట్లాడుతూ మన ప్రియతమ నేత భరతమాత ముద్దుబిడ్డ అయినా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరొక్కసారి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ మన భారతదేశంలో 25 సంవత్సరాలలో ఒక్కరోజు సెలవు లేకుండా మన దేశానికి సేవలందించిన ఘనత నరేంద్ర మోడీ కి దక్కుతుంది, ప్రపంచ దేశాలు మన భారతదేశంలో సంస్కృతి సాంప్రదాయాల గురించి గొప్ప కీర్తినీ సంపాదించుకున్నాయంటే దానికి ముఖ్య కారణం మోడీ కృషి మరియు ప్రవేశపెట్టిన కేంద్ర పథకాలు బడుగు బలహీన వర్గాలకు గొప్ప నిదర్శనం,మోదీ నాయకత్వంలో సేవ, సంక్షేమం, సమగ్ర అభివృద్ధి లక్ష్యాలతో దేశం ముందుకు సాగుతోంది. మోదీ అంటే ఒక దైవశక్తి కాబట్టి మనం మోడీ పుట్టినరోజును శ్రీరామునికి ఉడత భక్తిగా మనం ఎమ్మిగనూరు అసెంబ్లీ కార్యాలయంలో మోడీ పుట్టినరోజును పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు నెల రోజులపాటు సేవా కార్యక్రమాలు జరుపుతామని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ మాజీ కో -కన్వీనర్ తోగొట నరసింహులు, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు బి ఎల్ నారాయణ, ఎల్ఎల్సీ కాల్వ చైర్మన్ రామన్న గౌడ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మజార లోకేష్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి చిరుతపల్లి ఈరన్న, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, పట్టణ బిజెపి సీనియర్ నాయకులు నాగరాజు యాదవ్, ఎమ్మిగనూరు టౌన్ ఉపాధ్యక్షులు గాజుల సురేంద్ర, ఎమ్మిగనూరు టౌన్ ఉపాధ్యక్షులు వెల్డింగ్ వెంకటేష్, నందవరం ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు కల్లేలు శివ, నందవరం మండలం ఉపాధ్యక్షులు మెకానిక్ శీను,నందవరం మండలం ఓబిసి మోర్చా అధ్యక్షులు పరశురాముడు, నందవరం మండలం బీజేవైఎం అధ్యక్షులు వాల్మీకి దండు వీరేష్, ఎమ్మిగనూరు టౌన్ యువ నాయకులు కేశవ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు అడ్వకేట్ మహేశ్వరీ, మాజీ పట్టణ అధ్యక్షులు జట్టప్ప, సీనియర్ నాయకులు ఘనప వీరేష్, మాజీ మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు మహేశ్వరి, బిజెపి నాయకులు కేశవ్, నాయకులు మరియు కార్యకర్తలు శివ, కాసిం, పంపయ్య, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు..

# ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా 'ఆశీర్వాద్ కా దియా' వెలిగించిన మంత్రి టీజీ భరత్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళగిరిలోని ఏపీబీజేపీ కార్యాలయంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ 'ఆశీర్వాద్ కా దియా' (ఆశీర్వాద దీపం) వెలిగించారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రధాని మోదీ చేస్తున్న కృషి మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఆయన ఆయురారోగ్యాలతో, సంపూర్ణ ఆరోగ్యంతో దేశానికి మరింత సేవ చేయాలని కోరుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని మంత్రి పేర్కొన్నారు. దేశ ప్రగతికి ఆయన నాయకత్వం, దార్శనికత ఎంతో కీలకమని అన్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com